ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026 | సంపుటి - 22 | సంచిక 145 | వెల - 7 | పేజీలు - 12 - 8 |
|---|---|---|---|---|

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## జాతిపిత గాంధీతో కెసిఆర్‌కు పోలికా

- జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి
- ప్రజల సమస్యలపై ఎందుకు మాట్లాడరు..
- ఎందుకు అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తారు
- కెసిఆర్ జాతిపిత ప్రకటనపై మండిపడ్డ కడియం శ్రీహరి

**జనగామ, నినాదం:** బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆయన పార్టీ నేతలు 'తెలంగాణ జాతిపిత'గా అభివర్ణించడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు.



2

## కడియం శ్రీహరీ.. నోరు అదుపులో పెట్టుకో

- తెలంగాణ కోసం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయలే..
- కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద

**హైదరాబాద్, నినాదం:** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద అన్నారు. కేసీఆర్ జాతిపిత ఎలా అవుతాడని కడియం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు.



## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా

# కార్యాచరణ

- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటల పాటు సిఎం, మంత్రుల భేటీ
- మేడారం జాతర నిర్వహించినందుకు మంత్రి సీతక్కకు అభినందనలు



"సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికీ న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు.

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(నినాదం):** ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు.

▸▸తరువాయి2లో..

## ఆరు గ్యారెంటీలు, హామీలపై స్పష్టత ఇవ్వాలి

- హామీల మేరకు కేటాయింపులు చేపట్టాలి
- ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ లేఖ

**హైదరాబాద్,ఫిబ్రవరి19(నినాదం):** ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా, ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు.

2

## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

తొలిరోజు గవర్నర్ ప్రసంగం

28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి



**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026`27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది.

6

## ఉచిత పథకాలపై సుప్రీం సీరియస్

- ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం
- పేదలకు కనీస అవసరాలు కల్పించాల్సిందే
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు

6 వివరాలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19(నినాదం):** దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది.



## బలగాల దూకుడు

అన్నలను అంతమే లక్ష్యంగా అడుగులు



- సమీపిస్తున్న అమిత్ షా గడువు
- మార్చి 31కి ముందే మావోయిస్టులను నిర్మూలించేలా కూంబింగ్
- లొంగిపోతారో... యుద్ధం చేస్తారో
- ఏజెన్సీలో జోరుగా ఇదే చర్చ

2

*ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ దండకారణ్యాన్ని స్థావరంగా చేసుకొని ఆయుధాలతో తిరుగుతున్న అన్నలను (మావోయిస్టులను) 31 మార్చి 2026 నాటికి నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పెట్టిన గడువు సమీపిస్తోంది. హోం మంత్రి అమిత్ షా ఇటీవల ఛత్తీస్‌గఢ్ వచ్చి మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు, కేంద్ర బలగాల అధికారులతో మావోయిస్టు సమస్యపై సమీక్షించి గడవుకి (మార్చి 31కి) ముందే సాయుధ నక్సల్స్ ఆపరేషన్ విజయవంతంగా ముగిస్తామని ప్రకటించారు. అందుకు తగినట్లుగా భద్రతా బలగాలు ఆఖరి యుద్ధానికి సిద్ధమై దూకుడు పెంచి తప్పించుక తిరుగుతున్న మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, దామోదర్ సహా మిగిలిన వారి ఆచూకీ కోసం కర్రెగుట్టల్లో గాలింపు తీవ్రతరం చేశాయి. ఈ ఫైనల్ ఆపరేషన్‌లో సుమారు 2000 మంది జవాన్లు పాల్గొంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మిగిలి ఉన్న నక్సల్స్ జవాన్లతో యుద్ధం చేస్తారా లేక వ్యూహాత్మకంగా లొంగిపోతారా అనేది మావోయిస్టు ప్రభావిత మన్యంలో చర్చనీయాంశమైంది. "*

-ఏజెన్సీ ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం

## మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం

కేంద్ర మంత్రి బండి సంజయ్

## మే నెలలో పార్టీని ప్రకటిస్తా

ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం

అధికారంలోకి రావడం ఖాయం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు.

## మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక



- మన ఆలోచనలకు అందనంతగా ఎఐ
- భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(నినాదం):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు.

## అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు

2 వివరాలు

- డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు
- కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు
- ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో టెక్ దిగ్గజాల వెల్లడి
- విశాఖ మీదుగా ఐఐటి ఖరగ్‌పూర్‌కు వెళ్లేవాడిని
- అదే విశాకలో ఇప్పుడు గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం
- ఎఐ సదస్సులో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్




## దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి

8మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తే ఉత్తర్వులు

తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

2

**హైదరాబాద్,ఫిబ్రవరి19(నినాదం):** దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది.

## అట్టడుగున ఏపీ పురోగతి

- వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు ప్రకటనలు
- రాష్ట్ర ఆదాయాలు పక్కదోవ పట్టాయి
- దోచుకో..పంచుకో..తినుకో
- ఇదే చంద్రబాబు విధానం అంటూ జగన్ విమర్శలు

2

**మన రాష్ట్ర పురోగతి అట్టడుగున ఉందని..కానీ వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు చంద్రబాబు చెప్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు.. చంద్రబాబు ఎవరికి చెవిలో పూలు పెడుతున్నారు.. తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన రాష్ట్ర పరిస్థితులపై మాట్లాడారు.**



# ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు అద్భుతం

**కేంద్ర జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి.. పీఎం శ్రీ నిధులతో ఇండస్ట్రియల్ టూర్లు: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎఫ్ఆర్ఎస్ అమలు, రీడింగ్ స్కిల్స్‌లో ఖమ్మం జిల్లా ముందంజ**






**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 19:(నినాదం )**

పీఎం శ్రీ పాఠశాలలను ప్రైవేట్‌కు ధీటుగా, తల్లిదండ్రులు గర్వంగా తమ పిల్లలను పంపే స్థాయిలో అభివృద్ధి చేయాలని కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి విద్యాశాఖ అధికారులతో పీఎం శ్రీ పాఠశాలలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఏక్తా విష్ణో యి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న "ఎఫ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్రమం ప్రశంసనీయమని తెలిపారు. పిల్లల్లో పఠన సామ ర్థ్యాల పెంపుకు చేపట్టిన చర్యలు ఫలితాన్నిస్తున్నాయని, ఎఫ్ఆర్ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) అమలులోనూ జిల్లా ముందంజలో ఉందని అధికారులను అభినందించారు. జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలలను మరింత ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య తగ్గిన రెండు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పీఎం శ్రీ కింద ఎంపికైన పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నా మని తెలిపారు. గర్ల్ చైల్డ్ అభివృ ద్ధికి ప్రత్యేక క్లబ్‌లు ఏర్పాటు చేసి గుడ్ టచ్–బ్యాడ్ టచ్, లీడర్‌షిప్, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.పీఎం శ్రీ నిధులతో విద్యార్థులను ఇండస్ట్రి యల్ టూర్లకు తీసుకెళ్లి ప్రాయోగిక పరిజ్ఞానం అందిస్తున్నామని తెలిపారు. జిల్లాకు కేటాయించిన రూ.1.15 కోట్లలో రూ.1.07 కోట్లు వినియోగించామని, హెడ్‌మాస్టర్లు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి యూ.సీలు సమర్పించాలని ఆదేశించారు.

'బడిబాట' కార్యక్రమం ద్వారా దాదాపు 3 వేల మంది విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. స్కౌట్స్ & గైడ్స్ వ్యవస్థను ప్రవేశ పెట్టి, ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించామని చెప్పారు. గత ఏడాది 10వ తరగతి ఫలితాల్లో 95 శాతం ఉత్తీర్ణత సాధించామని, రాబోయే పరీక్షల్లో 100 శాతం ఫలితాల లక్ష్యంతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తు న్నామని వెల్లడించారు.ప్రాథమిక స్థాయిలోనే రీడింగ్ స్కిల్స్ పెంపు కోసం ప్రతిరోజూ ఒక గంట సమ యాన్ని "ఎఫ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్రమానికి కేటాయించి, ఫోనెటిక్ విధానంతో బోధన చేపడతున్నా మని తెలిపారు. నెలకు ఒకసారి బ్యాగ్‌లెస్ డే నిర్వహిస్తూ విద్యార్థు ల సృజనాత్మకతను ప్రోత్సహిస్తు న్నామని పేర్కొన్నారుసమావేశంలో విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి, డీఈఓ చైతన్య జైనీ, విద్యాశాఖ అధికారులు, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడి స్వలాభంతో పార్టీకి తీవ్ర నష్టం

**మున్సిపల్ ఎన్నికలలో ప్రత్యర్థి పార్టీలకు పరోక్ష మద్దతు**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంటనే రాజీనామా చేయాలి**

**భూక్య రాజేష్ నాయక్ ఆగ్రహం**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి19 (నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారతీయ జనతా పార్టీకి ఇటీవలి కాలంలో ఎదురైన పరాజయాలు సాధారణ ఎన్నికల ఫలితాలు కాదని, అవి తప్పు నాయకత్వం వల్ల పార్టీకి జరిగిన అపూర్వ నష్టమని సర్వారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి, సుజాతనగర్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్ విమర్శించారు. జిల్లా అధ్యక్షుడి నిర్ణయాలు, వ్యవహార శైలి పార్టీ బలాన్ని పెంచాల్సింది పోయి, కార్యకర్తల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మారాయని ఆయన అన్నారు. జిల్లా బాడీని సమయానికి నియమించకపోవడం, కార్యవర్గ సమావేశాలు నిర్వహించకపోవడం వల్ల పార్టీకి కిందిస్థాయి నుండి పైస్థాయి వరకు సమన్వయం పూర్తిగా దెబ్బతిందన్నారు. ఇది ప్రత్యక్షంగా ఎన్నికల పనితీరుపై ప్రభావం చూపిందని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో అనేక చోట్ల అభ్యర్థులను నిలబెట్టకపోవడం, నిలబెట్టిన వారికి తగిన మద్దతు ఇవ్వకపోవడం వల్ల పార్టీ ఓటు బ్యాంకు క్షీణించిందన్నారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీకి కట్టుబడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను పక్కనబెట్టి, పార్టీకి సంబంధం లేని వ్యక్తులను అభ్యర్థులుగా నిలబెట్టడం పార్టీకి తీవ్ర నష్టం కలిగించిందని ఆరోపించారు. ఈ నిర్ణయాల వల్ల బీజేపీ బలహీనమవడమే కాకుండా, ప్రత్యర్థి పార్టీలకు పరోక్ష లాభం చేకూరిందని వ్యాఖ్యానించారు. పార్టీ ఫండింగ్, ప్రచార సామాగ్రి సమయానికి అభ్యర్థులకు అందకపోవడం కూడా ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపిందన్నారు. 55 డివిజన్లలో అభ్యర్థులను నిలబెట్టామని చెప్పుకుంటూ రాష్ట్ర నాయకత్వం వద్ద మెప్పు పొందడం ఒకవైపు జరుగుతుండగా, నేలస్థాయిలో మాత్రం అభ్యర్థులు డిపాజిట్లు కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని రాజేష్ నాయక్ విమర్శించారు. ఇది కేవలం ఎన్నికల ఓటమి కాకుండా, పార్టీ నిర్మాణాన్ని బలహీనపరిచే విధానమని అన్నారు. రాష్ట్ర, జిల్లా ఇన్‌చార్జిల నియామకాల్లో పారదర్శకత లేకపోవడం, తన వర్గానికే ప్రాధాన్యం ఇవ్వడం, కార్యకర్తల అభిప్రాయాలను పట్టించుకోకపోవడం వంటి అంశాలు పార్టీ అంతర్గత ఐక్యతను దెబ్బతీశాయని పేర్కొన్నారు. ఇప్పటికే కొంతమంది కార్యకర్తలు పార్టీని వీడి వేరే పార్టీల్లో చేరడం ఈ అసంతృప్తికి నిదర్శనమన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇదే విధానం కొనసాగితే పార్టీ మరింత నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీజేపీ పునర్నిర్మాణం జరగాలంటే ప్రజల్లో ఆదరణ కలిగిన, కార్యకర్తలకు ఆత్మవిశ్వాసం నింపగల నాయకుడిని జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షుడు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని భూక్య రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం సర్పంచ్ అభ్యర్థి జర్పుల భీక్కులాల్ పాల్గొన్నారు.



### తిమ్మాపూర్‌లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు, అన్నదానం

**ఆర్మూర్, ఫిబ్రవరి 19 ( నినాదం)**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పుప్పల నరేష్, ఉప సర్పంచ్ తుపాకుల సదానందం గౌడ్, వార్డు సభ్యులు, కార్యదర్శి మైపాల్, కారోబార్ సుదర్శన్, గ్రామ యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు, జాతీయ సేవా పథకంలో డిగ్రీ కళాశాల కు చెందిన విద్యార్థులు, డిగ్రీ కళాశాల మోర్తాడ్ ప్రిన్సిపల్ టి.పెద్దన్న, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి మారేపల్లి శ్రీధర్, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, పలువురు చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిపి పాలకవర్గ సభ్యులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపక బృందం, యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు మాట్లాడుతూ, చత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి యువత ఆయన బాటలో ముందుకు సాగుతూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని వారన్నారు.

### నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ అవ్వ గుడి పూజా కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామ సర్పంచ్


**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 19( నినాదం)**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధి లోని పెద్దపల్లి గ్రామం లో మారెమ్మ అవ్వ గుడి కొత్తగా నిర్మిస్తున్న సందర్భంగా గుడి నిర్మాణం సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు, మరియు గ్రామస్తులు సమక్షంలో గురువారం పూజలు చేసి ప్రారంభిచారు. సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన పెద్దపల్లి గ్రామం సురక్షంగా ఉండాలని, రైతన్నలకు పంటలు పండాలని, గ్రామం లో అందరు ఆయు ఆరోగ్య ల తో బాగుండాలని, దుష్ట శక్తులనుండి కాపాడాలని ఆ మారెమ్మ అవ్వను వేడుకుంటు, గ్రామం ను ఆదర్శ గ్రామం గా చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సీఎం కప్ రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని ఎస్.డి. బుష్రా

**ఆర్మూర్, ఫిబ్రవరి 19 ( నినాదం):**



జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన కమ్మర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్. డి. బుస్రా, రాష్ట్రస్థాయిలో జరిగే సీఎం కప్, సాఫ్ట్బల్ టోర్నమెంట్కు ఎంపికైనట్లు పి.డి.వేముల నాగభూషణం గురువారం రోజున తెలిపారు. ఎస్.డి. బుస్రా విద్యార్థిని జిల్లాలో జరిగిన క్రీడలలో అత్యుత్తమ ప్రథమ కనపర్చడం వల్ల రాష్ట్రస్థాయికి ఎంపిక జరిగిందన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎస్.డి. బుస్రా అనే విద్యార్థిని స్థానిక కమ్మర్పల్లి సర్పంచ్ కొత్తపల్లి హరిక అశోక్, ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్, ప్రధానోపాధ్యాయులు పి. సాయన్న, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బుచ్చి మల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం సభ్యులు, యువజన సంఘాల సభ్యులు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచి జాతీయస్థాయికి కూడా ఎంపిక కావాలని వారు కోరారు.

## లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**






**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం) :**

తమకు ఇష్టమైన రంగంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకిత భావంతో కృషి చేస్తే తప్పక విజయం సాధించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులను ఉద్బోధించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గురువారం ఆర్మూర్ మండలం మునిపల్లిలో గల మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్/డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు సమీపించిన దృష్ట్యా కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని, ఎన్ని అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతిభను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటే ఉన్నత అవకాశాలు తలుపు తడతాయని అన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం జరుగుతోందని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలను వీడిన కూడా తోటి విద్యార్థులను, గురువులను ఎన్నటికీ మర్చిపోకూడదని అన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలు పాటిస్తూ ఉన్నత స్థాయిలో రాణించడం ద్వారా అందరికీ స్ఫూర్తిగా నిలవాలని మార్గనిర్దేశం చేశారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య కోసం మంచి ఆలోచనలతో కోర్సులను ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన వారికి, వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, తహసీల్దార్ కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపల్ అనూష, అర్చన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరచాలని క్రీడాకారులను ప్రోత్సహించిన అదనపు జిల్లా కలెక్టర్ నర్సింగరావు







**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 19( నినాదం)**

రాష్ట్రస్థాయి సి.యం కప్ పోటీలలో క్రీడా స్ఫూర్తితో పాల్గొని,కష్టపడి ఉత్తమ ప్రతిభ కనబరచాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు ఆకాంక్షించారు. గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సి.యం. కప్ పోటీలకు హాజరయ్యే జిల్లా క్రీడాకారుల బృందాన్ని ఐడీఓసీ ఆవరణంలో గురువారం అదనపు కలెక్టర్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల,జిల్లా స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలనన్నారు. క్రీడల ద్వారా క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని,గెలుపు మాత్రమే లక్ష్యం కాకుండా పాల్గొనడం కూడా ముఖ్యమని తెలిపారు. ఓటమికి భయపడకుండా నిరంతరం ప్రయత్నం చేయాలని, ప్రయత్నమే విజయానికి మార్గమని అన్నారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి, భోజనం వంటి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈరోజు సుమారు 400 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరుతున్నట్లు తెలిపారు. వారు రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి విజయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి కృష్ణయ్య, క్రీడాకారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రస్థాయి క్రీడల్లో నిజామాబాద్ జిల్లా "భవిత" విద్యార్థుల ప్రతిభ

**చిన్నారులను అభినందించిన కలెక్టర్**

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం)**

పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల క్రీడా పోటీల్లో నిజామాబాద్ జిల్లాలోని భవిత కేంద్రాలకు చెందిన చిన్నారులు ప్రతిభ చాటారు. గురువారం వారు కలెక్టరేట్ లో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠిని ఆమె ఛాంబర్ లో కలిసి, రాష్ట్ర స్థాయి పోటీలలో సాధించిన మెడల్స్, బహుమతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులను పేరుపేరున అభినందిస్తూ, వారితో ఫోటో సెషన్ లో పాల్గొన్నారు. భవిత కేంద్రాల విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దిన ఐ.ఆర్.పీలు, ఇతర అధికారులను కూడా అభినందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. సాధారణ విద్యార్థులకు సమానంగా భవిత కేంద్రాలలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు, ప్రోత్సాహం అందించబడతాయని అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో డీఈఓ అశోక్ తదితరులు ఉన్నారు.

### సీఎం కప్ వాలీబాల్లో రాష్ట్ర స్థాయికి నిర్మల హృదయ విద్యార్థిని ఎంపిక

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం)**




నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్ లో అండర్ 18 వాలీబాల్ విభాగంలో నిజామాబాద్ అర్బన్ నుండి నిర్మల హృదయ పాఠశాల విద్యార్థిని సత్యవేద ఎంపికైంది. వీరు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 19 నుంచి 22 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా విద్యార్థిని సత్యదేవకు పాఠశాలప్రధాన ఉపాధ్యాయురాలు సిస్టర్ సరిత, కరస్పాండెంట్ సిస్టర్ నిర్మల అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల పీఈటీ, కోచ్ లను సిస్టర్ లు అభినందించారు.

### ఎల్ఓసి అందజేసిన బాల్కొండ ఎమ్మెల్యే

**ఆర్మూర్, ఫిబ్రవరి 19 (నినాదం):**

బాల్కొండ నియోజకవర్గం బాల్కొండ మండలం కిషన్ నగర్ గ్రామానికి చెందిన మాగాని రాములు కుటుంబానికి చికిత్స నిమిత్తం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు రెండు లక్షల 50వేల ఎల్.ఓ. సి. గురువారం రోజున అందజేశారు. కిషన్ నగర్ గ్రామానికి చెందిన మాగాని రాములు హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు చేర్పించారు. చికిత్స నిమిత్తం డబ్బులు సరిపోకపోవడంతో తోటి నాయకుల ద్వారా ఈ విషయం బాల్కొండ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అందించి బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేశారు.





### మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల్లో బిజెపి నాయకులు

**మణుగూరులో భారీ విగ్రహానికి వ్యూహం**

**మణుగూరు ఫిబ్రవరి 19 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో టెలిఫోన్ ఎక్స్చేంజ్ ప్రాంతంలో గురువారం మరాఠీ యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి ఉత్సవాలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మణుగూరులో చత్రపతి శివాజీ మహారాజ్ భారీ విగ్రహం స్థాపించేందుకు వ్యూహరచన చేసినట్లు బిజెపి నాయకులు తెలిపారు. శివాజీ జయంతి ఉత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో మహారాష్ట్ర రాష్ట్రంలో ఫిబ్రవరి 19 1630 సంవత్సరంలో శివ నేత కోటలో జన్మించారు. అప్పట్లో భారతదేశంలో అత్యంత భయంకరమైనటువంటి మొగల్, బీజాపూర్ సుల్తానులను ఎదిరించి వారిపై గెరిల్లాయుద్ధ తంత్రంలో యుహాన్ని రచించి వారిని యుద్ధంలో ఓడించి 1674 సంవత్సరంలో రాయగడ్ లో చత్రపతి శివాజీగా ఆయనకు పట్టాభిషేకం చేయడం జరిగింది. భారతదేశంలోని మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు చత్రపతి శివాజీ అని పేర్కొన్నారు. ఆయన పరిపాలన నీతివంతంగా చట్టబద్ధంగా ప్రజలకు అనుగుణంగా పరిపాలన కొనసాగించి శివాజీ మహారాజుగా పేరుపొందడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆయన భారతదేశంలో చేసిన సేవలకు గుర్తుగాను ఆయన విగ్రహాన్ని మణుగూరులో స్థాపించేందుకు నా వంతు కర్తవ్యం గా 25 వేల రూపాయలు బహుకరిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. అలాగే మరింత దాతలు సహాయ సహకారాలతో మణుగూరు ప్రాంతంలో అత్యంత భారీ శివాజీ విగ్రహాన్ని స్థాపించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోడియం బాలరాజు సమితి సింగారం గ్రామ సర్పంచ్ కలబోయిన మాధవరావు చత్రపతి శివాజీకి పూలమాల అర్పించి జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులైన పున్నం బిక్షపతి, కామసాని వీర మధుసూదన్, దాట్ల రామకృష్ణారాజు, లింగంపల్లి రమేష్, చత్రపతి యువసేన అధ్యక్షులు బ్రహ్మ తేజ శివప్రసాద్ పట్టా బిక్షపతి వీర రమేషు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**వీరబ్రహ్మేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపిన ఎమ్మెల్యే దంపతులు**

**ఆర్మూర్, ఫిబ్రవరి 19 (నినాదం)**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన వేల్పూర్ గ్రామంలో గల చత్రపతి శివాజీకి పూలమాలలు వేసి, నమస్కరించి, ఘన నివాళులు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వేల్పూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జాతరకు ఆలయ కమిటీ సభ్యులు, కమిటీ సభ్యులు కోరిక మేరకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆయన సతీమణి జాతరకు విచ్చేసి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు అందించి, ప్రత్యేక పూజలు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ దంపతులు స్వామివారి కి పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. జాతరకువిచ్చేసిన భక్తులకు, జాతర నిర్వహిస్తున్న గ్రామ ప్రజలకు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు, ఆలయ కమిటీ సభ్యులకు, దీక్షపరులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు బాల్కొండ ఎమ్మెల్యే దంపతులు అభివాదం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.

## మేడి పండులో నిజంగా పురుగులు ఉంటాయా? అసలు నిజం ఏమిటంటే?



మేడి పండును అత్తిపండు, అంజీర్ పండు అని కూడా అంటారు. దీనిని తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా మేడి పండులో ఫైబర్, కాల్షియం, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి.

అందువలన మేడి పండు తినడం చాలా మంచిది అంటారు. ముఖ్యంగా రక్తహీనత సమస్యతో బాధపడే వారు దీనిని తినడం వలన హిమోగ్లోబిన్ త్వరగా పెరుగుతుందని చెబుతుంటారు.

అంతే కాకుండా జీర్ణ సమస్యలు, గుండె సమస్యలు ఉన్నవారు కూడా దీనిని తినడం వలన అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెబుతుంటారు. అయితే ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ అంజీర్ పండు తినాలంటే కొంత మంది భయపడిపోతారు. దానికి ముఖ్యకారంణం అందులో పురుగుల ఉండటం.

అయితే కొంత మంది అసలు అంజీర్ పండులో నిజంగానే పురుగులు ఉంటాయా అనే డౌట్ ఉంటుంది. అయితే ఇందులో నిజంగానే పురుగులు ఉంటాయంట. ఇది కాయగా ఉన్నప్పుడు పురుగులు ఉండవు కానీ, పం డుగా మారిన తర్వాత ఇందులో పురుగులు ఉంటా యంట. దానికి ముఖ్య కారణం ఈ పండు స్వీట్ నెస్.

ఈ పండు పసుపు రంగులోకి బాగా పండిన తర్వాత చాలా తియ్యగా, మంచి సువాసనను వెదజల్లు తుందంట. దీంతో వాసన, తీపి కోసం పురుగులు పండులోకి చేరి, పండు లోని గుబ్బల వంటి కండను తిం టాయంట. అందుకే ఇందులో తప్పకుండా పురుగులు ఉంటాయని చెబుతున్నారు నిపుణులు.

అయితే పండు కాస్త తేలికగా, ఎక్కువ తీపి రుచిని కలిగి ఉండటం వల్లనే మేడి పండులో పురుగులు ఉంటా యంట. అందుకే ఈ పండును తినే సమయంలో తప్ప కుండా జాగ్రత్తగా చూసుకుంటూ, మేడి పండు తినాంట. అలాగే వీటిలో పురుగులు తీసేసి తిన్నా ఎలాంటి ప్రభాం ఉండదు అని చెబుతున్నారు నిపుణులు

## సొరకాయ చికెన్ కర్రీ

ఇలా వండి తింటే.. ప్లేట్‌లో ముద్ద మిగలదు.. గిన్నెలో ముక్క ఉండదు



కావాల్సిన పదార్థాలు : అరకిలో చికెన్, సొరకాయ ముక్కలు 200గ్రాములు, పెద్ద ఉల్లిపాయలు, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ , 5 పచ్చిమిర్చి, ఒక టేబుల్ స్పూన్ కారం, అర టీ స్పూన్ పసుపు, ఒక టేబుల్ స్పూన్ ధనియాల పొడి, అర టీ స్పూన్ గరం మసాలా, 2 టేబుల్ స్పూన్స్ నూనె, రుచికి సరి పడినంత ఉప్పు తీసుకోవాలి.

ముందుగా స్టవ్ వెలిగించి పాన్ లో నూనె వేసి అది వేడయ్యాక వేయండి ఉల్లిపాయలు ముక్కలు , కట్ చేసిన పచ్చిమిర్చి వేసి గోల్డ్ కలర్ వచ్చే వరకు అలాగే వేయించండి.

ఇక ఇప్పుడు అల్లం-వెల్లుల్లి పేస్ట్ వేసి దానిలో చికెన్ ముక్కలను వేయండి. 10 నిముషాలు అలా ఉంచిన తర్వాత అర టీ స్పూన్ పసుపు, ఉప్పు వేసి బాగా ఉడికించండి.

చికెన్ ముక్కలు ఉడికిన తర్వాత దానిలో ముందుగా ఉడకబెట్టుకున్న సొరకాయ ముక్కలు వేసి బాగా కలపండి. అలాగే పొయ్యి మీదే 10 నిముషాలు ఉంచి బాగా మగ్గనివ్వండి.

కారం, మసాలా పొడులు వేసి బాగా కలుపుకోండి. గ్రేవీ తినాలనుకునే వారు ఒక గ్లాస్ నీళ్ళు పోసి 10 నిముషాలు అలాగే ఉంచండి. క్యాబేజీ, చికెన్ ఉడికిన తర్వాతదించే ముందు కొత్తిమీర వేసి కిందకు దించేయండి. అంతే, వేడి వేడి సొరకాయ చికెన్ కూర రెడీ.

# బూడిదలో ఔషధ గుణాలు.!

## లోపల ఉంది నిజంగా అమృతమే..



**ఊర్లల్లో ఎక్కడపడితే అక్కడ లభించే అద్భుతమైన ఔషధం బూడిద గుమ్మడికాయ.. అవును.. బూడిద గుమ్మడికాయ, కేవలం ఇంటి ముందు దిష్టి తీయడానికి లేదా వంటల్లో మాత్రమే కాకుండా, జ్యూస్ రూపంలో తీసు కుంటే అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఒక అద్భుతమైన ఔషధంగా పని చేస్తుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. దీనిలో దాగి ఉన్న అనేక ఔషధ గుణాల గురించి చాలామందికి తెలియదు. సరైన పద్ధతిలో తయారు చేసి తీసుకుంటే, ఇది మీ ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది.**



గుమ్మడికాయ విటమిన్ A, C, పీచు పదార్థం, యాంటీఆక్సిడెంట్లతో నిండిన అత్యంత పోషకమైన కూరగాయ.. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు.. మొత్తం ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రభావవంతంగా ఉంటుంది. అందుకే.. ప్రతిరోజూ ఉదయాన్నే బూడిద గుమ్మడికాయ జ్యూస్ ను తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బూడిద గుమ్మడికాయ జ్యూస్ కోసం 2 కిలోల నుండి 4 కిలోల బరువు గల మీడియం సైజు కాయలను ఎంచుకోవడం మంచిది. జ్యూస్ చేయడానికి ముందు, కాయ మీద ఉండే తెల్లని బూడిదను పూర్తిగా పోయే వరకు శుభ్రం చేసి.. ఉపయోగించాలి.

**బూడిద గుమ్మడి జ్యూస్ ప్రయోజనాలు:**

- బూడిద గుమ్మడి జ్యూస్ అనేక ఆరోగ్య సమస్యలకు నివారణగా పనిచేస్తుంది.
- బూడిద గుమ్మడి శరీరంలోని రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచుతుంది.
- కడుపునొప్పి, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను నివారిస్తుంది. ప్రేగులను శుభ్రపరిచి జీర్ణక్రియను క్రమబద్ధీకరిస్తుంది.

**గుండె ఆరోగ్యం:**

- రక్త ప్రసరణను మెరుగుపరచి గుండె ఆరోగ్యానికి బలాన్ని చేకూరుస్తుంది.

### జ్యూస్ తయారీ విధానం

బూడిద గుమ్మడికాయను జ్యూస్ చేసేటప్పుడు తొక్క, గుజ్జు, గింజలను తీయకూడదు. ఎందుకంటే వీటిలో కూడా ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కాయను శుభ్రం చేసి, ముక్కలుగా కట్ చేసుకోవాలి.

జూసర్ ఉంటే, కట్ చేసిన ముక్కలను నేరుగా జూసర్‌లో వేసి జ్యూస్ చేసుకోవచ్చు. వడకట్టాల్సిన అవసరం ఉండదు.

మిక్సీలో చేసేట్లయితే, ముక్కలను వీలైనంత చిన్నవిగా కట్ చేసి, కొద్దిగా నీరు కలిపి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఆ తర్వాత ఈ పేస్ట్‌ను వడకట్టుకుని జ్యూస్ తీసుకోవాలి.



- గుమ్మడి కాలేయం, కిడ్నీల పనితీరును మెరుగుపరుస్తుంది.
- బూడిద గుమ్మడికాయ అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది.
- రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.
- గుమ్మడిలో ఉండే విటమిన్-ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.. కాల్షియం ఎముకలను దృఢంగా చేస్తుంది.
- బాడీని డిటాక్స్ చేయడంలో గుమ్మడికాయ ప్రభావవంతంగా ఉంటుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడానికి అద్భుతంగా పనిచేస్తుంది.
- బూడిద గుమ్మడికాయలో 96% నీరు, అధిక పీచుపదార్థం, తక్కువ కార్బోహైడ్రేట్లు ఉంటాయి. క్యాలరీలు చాలా తక్కువ కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది అత్యంత ప్రయోజనకరం. ఒక గ్లాసు జ్యూస్ తాగడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపించి, చిరుతిండ్ల వైపు మనసు మళ్లదు, అతిగా తినడాన్ని నిరోధిస్తుంది.
- బూడిద గుమ్మడికాయ యాంటీ-క్యాన్సర్‌గా కూడా పనిచేస్తుందని పేర్కొంటున్నారు.
- యాసిడిటీని నియంత్రించి, శరీరాన్ని చల్లబరుస్తుంది.

### ఎప్పుడు, ఎలా తాగాలి

పరగడుపున తాగడం ఉత్తమం. జ్యూస్ తాగిన తర్వాత ఒక గంట వరకు ఏమీ తినకూ డదు, తాగకూడదు. అప్పుడే పోషకాలన్నీ శరీరానికి అందుతాయి. వయస్సుతో సంబంధం లేకుండా పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ జ్యూస్ తాగవచ్చు. మొదట తక్కువ మోతాదుతో అలవాటు చేసుకోవడం మంచిది. సాధ్యమైనం తమేరకు.. స్వచ్ఛమైన జ్యూస్ తాగడం ఉత్తమం. అయితే తాగలేని వారు ఒక స్పూన్ తేనె లేదా ఒక చెక్క నిమ్మరసం కలుపుకోవచ్చు.



- ఆందోళన చెందేవారు తరచూ ఈ జ్యూస్ తాగితే మంచి ఫలితం ఉంటుంది.
- పిల్లలలో జ్ఞాపకశక్తిని, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలుంటే.. గుమ్మడి జ్యూస్ ను తీసుకునే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# హలీం హెల్త్ సీక్రెట్ తెలిస్తే..

## రంజాన్ స్పెషల్..



**రంజాన్ సీజన్ మొదలైంది.. హైదరాబాద్ నగరం సహా పలు ప్రాంతాల్లో హలీం సందడి మొదలైంది. చికెన్ లేదా మటన్, గోధుమలు, మసాలాలు, డ్రై ఫ్రూట్స్‌తో సాంప్రదాయ భట్టీలపై నెమ్మదిగా గంటలపాటు తయారు చేసే ప్రత్యేకమైన హలీం వంటకాన్ని.. రంజాన్ మాసంలో నాన్ వెజ్ ప్రియులు తప్పనిసరిగా రుచి చూస్తారు. హలీంలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. రంజాన్ సందర్భంగా అత్యంత ప్రాచుర్యం పొందిన హలీం గురించి, దాని ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిస్తే అస్సలు వదలరు.. రంజాన్ ఉపవాసం తర్వాత ఇఫ్తార్ విందులలో ప్రత్యేకంగా వడ్డించే ఈ హలీం.. అందరూ తినే బలవర్ధకమైన ఆహారం. మాంసంతో (గొర్రె, మేక, కోడి) పాటు, శాఖాహారుల కోసం వెజిటేరియన్ హలీం కూడా అందుబాటులో ఉంటుంది**

**పోషకాల పవర్‌హౌస్..**
**హలీంలో ఎన్నో పోషకాలు..**

హైదరాబాద్ హలీం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.. హైదరాబాద్ బిర్యానీకి ఎంత పేరుందో, దీనికి కూడా అంతే ఖ్యాతి ఉంది. మాంసం (మటన్ లేదా చికెన్) తోపాటు.. గోధుమలు, పప్పులు, నెయ్యి, అల్లం, వెల్లుల్లి, పసుపు, పిస్తా, బాదం, జీడిపప్పు వంటి డ్రై ఫ్రూట్స్ హలీం తయారీలో ఉపయోగిస్తారు. కొన్ని గంటల ప్రాసెస్ తర్వాత.. హలీంను రెడీ చేస్తారు. ఇది నిమ్మరసంతో కలిపి తింటారు.

హలీంలో ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్, కాల్షియం, విటమిన్లు (ఏ, జ, జు, ఖ) పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది.. ఎముకల బలాన్ని పెంచి మొత్తం ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

**హలీం తినడం వల్ల కలిగే పది ఆరోగ్య ప్రయోజనాలు**

బలవర్ధకమైన పోషకాహారం: హలీం అత్యంత బలవర్ధకమైనది, పోషకాలతో నిండిన ఆహారం.

**రక్తపోటు స్థిరీకరణ:**
రక్తపోటు (బీపీ) ఉన్నవారికి ఇది బీపీని స్థిరీకరించడంలో సహాయపడుతుంది.

**రోగనిరోధక శక్తి పెరుగుతుంది:**
హలీం రోగనిరోధక శక్తిని పెంచి, ఇమ్యూనిటీ బూస్టర్‌గా పనిచేస్తుంది. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ వంటి వాటిని నిరోధించి, అతిసార వ్యాధి, గ్యాస్ట్రోఎంట్రైటిస్, కలరా, కామెర్లు, టైఫాయిడ్, టీబీ, నిమోనియా వంటి అంటువ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. కోవిడ్, మంకీపాక్స్, జికా, నిఫా, చికెన్‌పాక్స్, డెంగ్యూ, చికెన్‌గునియా వంటి వైరస్‌ల ప్రభావం తగ్గించడంలో కూడా ఇది తోడ్పడుతుంది.

**గాఢ నిద్ర:**
హలీం తినడం వల్ల రాత్రిపూట మంచి గాఢ నిద్ర పడుతుంది.

**జీర్ణశక్తి మెరుగుపడుతుంది:**
జీర్ణ రసాల ఉత్పత్తిని పెంచి, జీర్ణక్రియను క్రమబద్ధీకరించి, అజీర్తిని నివారిస్తుంది.

**బరువు నియంత్రణ:**
హలీంలో నెయ్యి, మాంసం ఉన్నప్పటికీ, దీనిని తినడం వల్ల బరువు పెరగరు.. బరువు తగ్గడానికి కూడా తోడ్పడవచ్చు.

**శారీరక దారుఢ్యం:**
క్రీడాకారులు, బౌన్సర్లు, పోలీసులు, మిలటరీ దళాలు, సెక్యూరిటీ గార్డులు వంటి వారికి కండపుష్టిని, దేహదారుఢ్యాన్ని అందిస్తుంది.

**ఎముకల పటుత్వం పెరుగుతుంది:**
పిల్లలలో ఎముక ఎదుగుదలకు సహాయపడి, ఎత్తు పెరిగేలా చేస్తుంది. వృద్ధాప్యంలో కాల్షియం, విటమిన్ డి లోపం వల్ల వచ్చే ఎముక పెళుసుదనాన్ని నివారించి, ఎముకల దృఢత్వాన్ని పెంచుతుంది. మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, మెడ నొప్పి, కండరాల నొప్పి, పిక్కల నొప్పులను తగ్గిస్తుంది.




**చర్మ సౌందర్యం:**
చర్మాన్ని కాంతివంతంగా, నిగనిగలాడేలా చేసి, మొటిమలు, మచ్చలు, పొక్కులు, గుల్లలు, సెగ్గడ్డలు, గజ్జి, తామర వంటి చర్మ సమస్యలను నివారిస్తుంది. వేసవిలో వచ్చే చెమట పొక్కులను కూడా నివారిస్తుంది.

**లైంగిక ఆరోగ్యం మెరుగుపడుతుంది:**
హలీం స్టామినాను సమర్థవంతంగా పెంచి, లైంగిక ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

ఈ విధంగా హలీం అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన ఒక సంపూర్ణ ఆహారం. రంజాన్ నెలలో మాత్రమే కాకుండా, ఇప్పుడు సంవత్సరం పొడవునా కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అందిస్తున్నాయి. అంతేకాకుండా ఇంట్లో కూడా సునాయాసంగా దీనిని తయారుచేసుకోవచ్చు.


## సొరకాయ వడలు.. తింటే వదలరు!

**వడలు చాలామంది చాలా రకాలుగా చేస్తారు. నేను సొరకాయతో చేసే వడలు మా వాళ్లందరికీ చాలా ఇష్టం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యం కూడా. అందుకే మీతో పంచుకుంటున్నాను.**



ఈ వడల కోసం.. సొరకాయ - అర కిలో, బియ్యప్పిండి - అర కప్పు, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - కప్పు, బరకగా దంచిన పల్లీలు - 3 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 4 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - స్పూన్, కొత్తిమీర, పాలకూర తరుగు - గుప్పెడు చొప్పున, వాము - పావు స్పూన్, నూనె వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అల్లం, పచ్చిమిర్చిలను కచ్చాపచ్చా దంచాలి. సొరకాయ చెక్కు తీసి, తురమాలి. అందులో బియ్యప్పిండి, పాలకూర, కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి, ఉప్పు, పల్లీలు, నువ్వులు, శనగపిండి, జీలకర్ర, వాము, పెరుగు వేసి బాగా కలపాలి. అవసరమైతే రెండు మూడు స్పూన్ల నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో అరచేతిలో అప్పాలు చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. అద్దిరిపోయే సొరకాయ వడలు సిద్ధమైపోతాయి. నచ్చితే ఒకసారి చేసి చూడండి. సాయంత్రం చిరుతిండిగా సూపర్‌గా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు ఇంకా ఇంకా కావాలంటారు.


## స్టూడెంట్స్‌కు అడోబ్ గుడ్‌న్యూస్.. ఈ యాప్స్ ఫ్రీ




ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అడోబ్ గుడ్‌న్యూస్ చెప్పింది. తన ఏఐ-ఆధారిత క్రియేటివ్, ప్రొడక్టివిటీ టూల్స్‌ను ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. భారత్ మండపంలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026లో భాగంగా ఈ ప్రకటన చేసింది. ఈ ఆఫర్‌లో భాగంగా అడోబ్ ఫోటోషాప్, అక్రోబాట్, అడోబ్ ఫైర్‌ఫ్లై టూల్స్‌ను భారత్‌లోని గుర్తింపు పొందిన విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉచితంగా పొందొచ్చు. సాఫ్ట్‌వేర్ యాక్సెస్‌తో పాటు, ఈ టూల్స్ ఉపయోగించడంపై శిక్షణ, కరిక్యులమ్, సర్టిఫికేషన్ కూడా అడోబ్ అందించనుంది. కంటెంట్ క్రియేటర్ ల్యాబ్ సదుపాయం ఉన్న 15వేల స్కూళ్లు, 500 కళాశాలల్లో ఉన్న విద్యార్థులకు ఈ సౌలభ్యం లభిస్తుంది. దీంతో పాటు నాస్కామ్‌తో కలిసి ఏఐ-ఫస్ట్ లెర్నింగ్ కోర్సులు, సర్టిఫికేషన్లను కూడా అడోబ్ అందించనుంది. దీన్ని అడోబ్ వ్యూహాత్మక పెట్టుబడిగా అభివర్ణించింది. భారతదేశంలోని లక్షలాది మంది విద్యార్థులకు సృజనాత్మకతను పెంచేందుకు అడోబ్ తనవంతు కృషి చేస్తోందని, ఏఐ నైపుణ్యాలను పొందడంలో సహకరిస్తోందని అడోబ్ ఛైర్మన్, సీఈఓ శంతను నారాయణ్ పేర్కొన్నారు.

## ప్రారంభించిన ఏడాదికే స్విగ్గీ స్నాక్ మూత

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ తన 10 నిమిషాల ఫుడ్ డెలివరీ యాప్ స్నాక్‌ను మూసివేసింది. ఈ వ్యాపా రంలో ఆశించిన స్థాయిలో లాభాలు లేకపోవ డంతో కార్యకలాపాలను నిలిపివేసింది. ప్రారంభించిన ఏడాదికే సేవలను ఆపేయడం గమనార్హం. దీర్ఘకాలంలో వృద్ధికి అవకాశం ఉన్న వ్యాపారాలపై దృష్టి పెట్టడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ అంతర్గత ఇ-మెయిల్‌లో పేర్కొంది. క్విక్‌కామర్స్ సంస్థలైన జెప్టో- కేఫ్, బ్లింకిట్- బిస్ట్రోను ప్రారంభించడంతో స్విగ్గీ కూడా స్నాక్ యాప్‌ను గతేడాది జనవరిలో ప్రారంభించింది. స్నాక్స్, బేవరేజెస్, మినీ మీల్స్, కేక్స్, కుకీస్ వంటివి దీని ద్వారా విక్రయిస్తుంటారు. హోటళ్లు, రెస్టరంట్లు, కేఫ్‌లకు సరఫరా చేసే వెండర్ల నుంచి ఈ సంస్థలు ఆహార పదార్థాలనుసేకరించి డార్క్‌స్టోర్ నుంచి సరఫరా చేస్తుంటారు. పరిమిత సంఖ్యలో అమ్ముడవ్వడం, లాభదాయకత పెద్దగా లేకపోవడంతో స్నాక్‌ను మూసి వేయాలని స్విగ్గీ నిర్ణయం తీసుకుంది. గతేడాది మే నెలలో జొమాటో కూడా ఇలానే హోమ్‌స్టైల్ మీల్ సేవలను నిలిపివేసింది.




## గూగుల్ పిక్సెల్ 10ఏ వచ్చేసింది..

**ఈ కార్డుతో కొంటే 3వేలు డిస్కౌంట్**

టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ పిక్సెల్ 10ఏను లాంచ్ చేసింది. భారత్‌తో పాటు గ్లోబల్ మార్కెట్‌లోనూ దీన్ని విడుదల చేసింది. అల్యూమినియం ఫ్రేమ్, ఐపీ 68 రేటింగ్, 5,100 ఎంఏహెచ్ బ్యాటరీతో ఈ ఫోన్‌ను లాంచ్ చేశారు. ప్రీ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. వచ్చే నెల నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఫోన్ ధర, ఇతర వివరాలు ఇప్పుడు చూద్దాం. గూగుల్ పిక్సెల్ 10ఏ ఆండ్రాయిడ్ 16తో పనిచేస్తుంది. ఏడేళ్ల పాటు ఓఎస్, సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ హామీ ఇస్తోంది. 6.3 అంగుళాల పీఓఎల్ఈడీ డిస్‌ప్లే ఇచ్చారు. 120Hz రిఫ్రెష్ రేటు, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్ ఉంది. 3000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉంది. ఇందులో టెన్సర్ జీ4 చిప్‌సెట్ అమర్చారు. సెక్యూరిటీ కోసం టైటాన్ ఎం2 చిప్ కూడా ఉంది. 48 ఎంపీ ప్రధాన కెమెరా, 13 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఉన్నాయి. ముందువైపు 13 ఎంపీ కెమెరా ఇచ్చారు. 5,100 ఎంఏహెచ్ బ్యాటరీ 30వా ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 10వా వైర్‌లెస్ ఛార్జింగ్ ఆప్షన్ ఉంది. 8జీబీ 256జీబీ వేరియంట్ ధరను రూ.49,999గా కంపెనీ నిర్ణయించింది.




## మార్కెట్‌కు యుద్ధ భయాలు.. 8 లక్షల కోట్లు ఆవిరి!

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా పతనమయ్యాయి. బ్యాంకింగ్, మెటల్, ఆటో, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు కుదేలయ్యాయి. ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడి చేస్తుందన్న భయాలు, ఫెడ్ వడ్డీ రేట్లపై గందరగోళం కారణంగా సూచీలు నేలచూపులు చూశాయి. దీంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. మదుపర్ల సంపద దాదాపు రూ.8 లక్షల కోట్లు ఒక్కరోజులోనే ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.472 లక్షల కోట్ల నుంచి రూ.464 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఓ దశలో 1400 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,500 దిగువకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 83,969.82 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,734.25) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపు లాభాల్లో కదలాడిన సూచీ.. క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఈ క్రమంలో ఇంట్రాడేలో 82,264.20 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1236.11 పాయింట్ల నష్టంతో 82,498.14 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 365 పాయింట్ల నష్టంతో 25,454 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్కటంటే ఒక్కటీ లాభపడలేదు. ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, బీఈఎల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

**ప్రధాన కారణాలు ఇవే..**

ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడికి పాల్పడొచ్చనే భయాలు మన మార్కెట్ సూచీల పతనాన్ని శాసించాయి. ఓ వైపు పశ్చిమాసియాలో అమెరికా తన సైనిక బలాన్ని మోహరిస్తుండగా.. ఇరాన్ తన అణుస్థావరాలను రక్షించుకొనే పనిలో పడింది. దీనికితోడు ఉక్రెయిన్- రష్యా మధ్య అమెరికా మధ్యవర్తిత్వంలో జరుగుతున్న శాంతి చర్చలు కొలిక్కి రాకపోవడమూ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికా ఫెడ్‌కు సంబంధించిన మినిట్స్ తాజాగా బయటికొచ్చాయి. వడ్డీ రేట్ల తగ్గింపు విషయంలో ఫెడ్ అధికారుల విషయంలో భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. తదుపరి ద్రవ్యోల్బణ గణాంకాలు వచ్చేంత వరకు వేచి చూడాలని కొందరు అభిప్రాయపడుతుండగా.. మరికొందరు మాత్రం ద్రవ్యోల్బణం తిరోగమనం పట్టేంత వరకు వడ్డీ రేట్లు తగ్గించకూడదన్న అభిప్రా యంతో ఉన్నారు. దీర్ఘకాలం పాటు అమెరికా వడ్డీ రేట్లు తగ్గించకపోతే భారత్ వంటి వర్ధమాన మార్కెట్‌లకు నిధుల ప్రవాహం తగ్గుముఖం పడుతుంది. పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకొన్న వేళ అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70 డాలర్ల మార్కును దాటింది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూలాంశం. పైగా సెన్సెక్స్, నిఫ్టీ ఇటీవల వరుస లాభాల వేళ మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, మార్కెట్ సూచీలను ముందుకు నడిపించే పాజిటివ్ అంశాలేవీ లేకపోవడంతో మార్కెట్ సూచీలు భారీగా నష్టపోయాయి.



# ఆర్‌యూబీ నిర్మాణం అత్యవసరం

## మచ్చ బొల్లారం ఆర్‌యుబి నిర్మాణంపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**అల్వాల్, ఫిబ్రవరి 19 (నినాదం):** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన మచ్చ బొల్లారం రైల్వే గేటు ఎల్ సి250 వద్ద ఆర్‌యుబి రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. మచ్చ బొల్లారం రైల్వే గేటు వద్ద తరచుగా ఏర్పడుతున్న ట్రాఫిక్ రద్దీ మరియు ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్‌యుబి నిర్మాణం అత్యవసరమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్‌యుబి నిర్మాణం పూర్తయితే సమయభావం తగ్గి, ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పట్టి, స్థానిక ప్రజలకు మరియు ప్రయాణికులకు పెద్దఎత్తున ఉపశమనం కలుగుతుందని తెలిపారు. భూసేకరణ, సర్వే, సాంకేతిక అంశాలు మరియు శాఖల సమన్వయం విషయాలపై సంబంధిత అధికారులతో సవివరంగా చర్చించారు. పనులు వేగవంతంగా ప్రారంభమయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రైల్వే ల్యాండ్ అక్విజిషన్ అధికారి శేషాచారి, రైల్వే సెక్షన్ ఇంజనీర్ సామ్రాట్ రాయ్, అల్వాల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ బోగేశ్వర్లు, అల్వాల్ డిప్యూటీ తహసీల్దార్ పృథ్వి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు, హెచ్‌ఆర్‌డీసీఎల్ డి.ఈ. అరవింద్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాసులు, మేడ్చల్ జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ కె. శ్రీనివాసాచారి, జలమండలి డీజీఎం సాంబయ్య,మచ్చ బొల్లారం అభివృద్ధి పనుల పట్ల ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దేశభక్తికి మారుపేరు ఛత్రపతి శివాజీ



**కాప్రా, ఫిబ్రవరి 19 (నినాదం ) :** నాచారం సర్కిల్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలలో భాగంగా శోభాయాత్రలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ, ధైర్యానికి, దేశభక్తికి, ధీరత్వానికి మారుపేరైన ఛత్రపతి శివాజీని స్మరించుకుంటు ఆయన ధైర్యన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. పురుషులు, మహిళలు సామూహిక నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉస్మాన్, సంజయ్ నాయక్, ప్రవీణ్, అరుణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 19 (నినాదం):** సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బీజేవైఎం నాయకులు ఈసం రాకేష్ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ చౌరస్తాలో శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాను ప్రకాష్, జ్యోతి హై స్కూల్ హెడ్ మాస్టర్, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17 ఏళ్ల చిరుప్రాయంలోని యుద్ధం చేసి, కోటాలను గెలుస్తూ, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, వారి దురాగతాలను చరమగీతం పాడి, భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన చత్రపతి శివాజీ సాధించిన అనేక పోరాటాల నుండి స్ఫూర్తిని పొందుతూ వారికి నిజమైన ఘనం నివాళులని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ గౌతమ్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మా శెట్టి అనిల్, మనోహర్, పల్లవి, శ్రీనివాస్ ముదిరాజ్, బి రవి, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన



**కొడంగల్, ఫిబ్రవరి 19(నినాదం):** బొంరాస్ పేట్ మండలంలోని భోజన్నగడ్డ తాండలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా జిల్లా విద్యాధికారి గా శ్రీలత,మండల విద్యాధికారి గా శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు గా దివ్యశ్రీ, ఉపాధ్యాయులు గా మునేష్,ఇందు,పవిత్ర, అర్చన, అక్షిత లు ఒక్క రోజు విధులు నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు మాట్లడుతూ ఒక్కరోజు విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని,పదవీ బాధ్యతలు ఎలా ఉంటాయనేది మొదటి సారి స్వయంగా తెలుసుకున్నామని, ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ ల చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

# శివాజీ ధైర్య సాహసాలు నేటి తరానికి ఆదర్శం

## యువత శివాజీ వంటి వీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

## జవహర్‌నగర్ అడ్మిన్ ఎస్ఐ రాముునాయక్



**జవహర్‌నగర్, ఫిబ్రవరి 19 (నినాదం):** యువత శివాజీ లాంటి వీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలని, చత్రపతి శివాజీ ధైర్య సాహసాలు దేశభక్తి నేటి తరానికి ఆదర్శమని జవహర్ నగర్ అడ్మిన్ ఎస్సై రామనాయక్ తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ చంద్రపురి కాలనీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫేస్‌బి 1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ రాము నాయక్ హాజరై చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనం సమర్పించిన అనంతరం మాట్లాడుతూ చత్రపతి శివాజీ ధైర్యసహసాలు దేశభక్తి నేటి యువతరానికి ఆదర్శమని హిందూ స్వరాజస్థాపన కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా శివాజీ వంటి వీరుల స్ఫూర్తితో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదని ధర్మాన్ని రక్షించిన గొప్ప వీరుడు అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పునికి పుచ్చుకోవాలని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారంగుల శంకర్ గౌడ్, నాయకులు రంగుల హరి, బూడిద వెంకటేష్, బాచుపల్లి రమేష్ చారి, అంబాల విష్ణు, ఆర్సీ శ్రీకాంత్, కుమ్మరి కృష్ణ, కత్తెర్ల కిరణ్ యాదవ్, మూకర రవి, రంగుల హరికృష్ణ, ఎం లక్ష్మీనారాయణ, రంగుల శంకర్, కొండ్రతి నరేష్, కోట సంతోష్ కుమార్, రఘు, నగేష్, సుజాత, జ్యోతి, శ్రీకాంత్, చంద్రయ్య, సతీష్ యాదవ్, బసవరాజు, ఎర్ర వెంకటేష్, వంశీ, మహేందర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



**అల్వాల్, ఫిబ్రవరి 19(నినాదం):** వెంకటాపురం డివిజన్ ఇంద్రనగర్ లేబర్ అడ్డా వద్ద శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహారాజ్ చిత్రపటనికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ధైర్యసాహసాలకు, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన చత్రపతి శివాజీ మహారాజ్ గారి జీవితం, ఆలోచనలు, పరిపాలనా దూరదృష్టి యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశభక్తి, న్యాయపాలన, ప్రజాహితమే మహారాజ్ గారి లక్ష్యమని, ఆ ఆదర్శాలను నేటి తరాలు ఆచరణలో పెట్టాలని కోరారు.శివాజీ సేవా సమితి సభ్యులు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తూ సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని ప్రతి ఆదివారం వివిధ ప్రభుత్వ ఆసుపత్రులు, బస్ స్టాప్‌లు మరియు వివిధ ప్రదేశాలలో స్వయంగా వండి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. వారి సేవాభావాన్ని కొనియాడుతూ సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేవా సమితి సభ్యులు రవి నాయక్, గోపాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శివారం నాయక్, తిరుపతి నాయక్, తులసి రామ్ నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు సురేష్, శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, పవన్, జమ్మిదార్ ముత్యాలు, రాజు మరియు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు నివాళులు



**కాప్రా, ఫిబ్రవరి 19 (నినాదం) :** భారతీయ సాహసానికి, పౌరుషానికి నిలువెత్తు రూపం, హిందూ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్ గణేష్ కామన్ వద్ద ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నేటి తరం యువత శివాజీ మహారాజ్ ఆశయాలను ఒంటబట్టించుకోవాలని, క్రమశిక్షణతో కూడిన ధైర్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యుద్ధ సమయాల్లో కూడా మహిళలకు అత్యున్నత గౌరవాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి శివాజీ అని, ఆయన నైతిక విలువలు ఎప్పటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ అభివృద్ధిలో భాగంగా ఇటువంటి చారిత్రక మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని బొంతు శ్రీదేవి యాదవ్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# పోరాట వీరుడు శివాజీ

- భాజపా మండల ప్రధాన కార్యదర్శి బోయిని మొగులప్ప



**కొడంగల్, ఫిబ్రవరి 19 (నినాదం) :** న్యాయం ధర్మం తో పోరాడి అధికారం చేపట్టిన పోరాట వీరుడు ఛత్రపతి శివాజీ అని భాజపా మండల ప్రధాన కార్యదర్శి బోయిని మొగులప్ప అన్నారు.కొడంగల్ మండలంలోని రావుల పల్లి గ్రామంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయసులోనే మొగల్ చక్రవర్తులపై పోరుసల్పి మరాత సామ్రాజ్యం లో స్వతంత్ర బావుటా ఎగురవేసిన శివాజీ జీవితాన్ని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.కొడంగల్ పట్టణ కేంద్రంలో శివాజీ విగ్రహం ఏర్పాటు కు హిందూ సంఘాల నాయకులు శ్రీకారం చుట్టాలని కోరారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు పరందయ్య గౌడ్,సి.మోహన్,రెడ్డప్పదొర,బట్ట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిస్థాపనకు భూమిపూజ



**కొల్చారం ఫిబ్రవరి 19(నినాదం):** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఆధ్వర్యంలో సహన సంస్థ ప్రతినిధి సత్యనారాయణ ఆహ్వానితునిగా హిందూ హృదయ సామ్రాట్ శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఆహ్వాన సంస్థ వాలంటీర్ భాస్కర్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలు అన్నింటిలో సుభిక్షంగా ఉండాలని ఏకైక ధైర్య దీరుడు సామ్రాట్ ఛత్రపతి శివాజీ అని తెలియచే శాసారు. ఈ కార్యక్రమంలో సహన సంస్థ ప్రతినిధి సత్యనారాయణ సంస్థ వాలంటీర్ చౌరి గారి భాస్కర్ చంద్ర శేఖర్. కోరంపల్లి గోపి,సాతెల్లి నరేష్ కొల్చారం మండలం చత్రపతి శివాజీ కమిటీ అధ్యక్షులు దీక్షిత్ సభ్యులు ర్యాలీ తీసి చత్రపతి శివాజీ నినాదాలు చేసి భూమి పూజ చేయడం జరిగింది.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు



**కొల్చారం ఫిబ్రవరి 19 (నినాదం):** ప్రజలకు కావలసిన కనీస అవసరాలలో అతి ముఖ్యమైనది ఇల్లు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని వారికి ఆర్థిక సహాయం అందిస్తూ వారికి పక్కా ఇల్లు నిర్మించడంలో కాంగ్రెస్ పార్టీ చురుకుగా పనిచేస్తుందన్నారు. కిష్టాపూర్ గ్రామంలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లు లతా సంతోష్ యాదవుల ఆహ్వానం మేరకు హాజరైన రిబ్బన్ కట్ చేసిన గృహప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు. కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగలగరి మల్లేశం గౌడ్ . ఈ సందర్భంగా ఇంటి యజమాని లత సంతోష్ యాదవులు రాజు రెడ్డి గారిని ఘనంగా షాలోతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగయ్య గారి మల్లేశం గౌడ్ చిన్న గణపురం సర్పంచ్ మధుసూదన్ రెడ్డి అంసన్పల్లి మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్ నైన్ జలాల్పూర్ సర్పంచ్ దేవి సింగ్ రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండా కృష్ణ కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్ నవీన్ మలికేశేకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ వెంకట్, వెంకటేష్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళారి దుర్గేష్ కోట శ్రావణ్, చిన్న రాయన్న వెంకట్ నర్సింలు చిలుక ప్రభాకర్ నాగం రమేష్ కొంగోడు లక్ష్మయ్య పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనా దక్షతకు ప్రతీక చత్రపతి శివాజీ మహారాజ్

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం132 జీడిమెట్ల డివిజన్ శ్రీ రాఘవేంద్ర కాలనీలోని శివాజీ సర్కిల్ వద్ద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ 396 జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగురవేసి ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధైర్యం, దేశభక్తి, పరిపాలనా దక్షతకు ప్రతీక చత్రపతి శివాజీ అని, దేశరక్షణ, దేశభక్తికి ఛత్రపతి శివాజీ చూపిన మార్గాన్ని నేటి యువత ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఉమాపతిరావు, ఉపాధ్యక్షులు సతీష్, సభ్యుల కోటేశ్వరరావు, సోలార్ శ్రీనివాస్, ఉపేంద్ర, కృష్ణారెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, నాయకురాల్లు, పాల్గొన్నారు.

# అఖండ భారతావనికై చత్రపతి శివాజీ కృషి



**దుబ్బాక, ఫిబ్రవరి19 (నినాదం):** అఖండ భారతావని కోసం మరాఠా రాజ్యాధిపతి శివాజీ మహారాజు శక్తి వంచన లేకుండా కృషి చేశారని కాంగ్రెస్ కౌన్సిలర్లు అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్, శ్రీరామ్ సరస్వతి నరేందర్, తునికి సురేష్, ఐరేని అఖిల సాయి తేజ గౌడ్ అన్నారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శివాజీ తల్లినైన జిజియాబాయి స్ఫూర్తితో అఖండ రాజ్య స్థాపనకు కృషి చేశారన్నారు. రాజ్య పాలనలో ప్రజలు మతసామరస్యంతో హిందూ, ముస్లిం భేదాభిప్రాయాలు లేకుండా శుభిక్షంగా జీవించారన్నారు. తన రాజ్యంలో అన్నీ మతాలు, కులాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించారని, ఏ ఒక్క మతానికో, కులానికో అనుకూలంగా నిర్ణయాలు తీసుకోలేదన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, స్వరాజ్య పోరాటం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన శివాజీ త్యాగాలు దేశభక్తిని రేకెత్తించుతాయన్నారు. దుబ్బాక మున్సిపల్ ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.

## సాయిబాబా దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 19 (నినాదం):** మౌలాలి డివిజన్ గాయత్రి నగర్ లోని శ్రీ గాయత్రీ షిరిడి శివ సుబ్రహ్మణ్యం సమితి (సాయిబాబా దేవాలయం) నూతన కమిటీని గురువారం గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కంటీకర్ మహేష్, కమిటీ సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయం నూతన కమిటీ అధ్యక్షులు గా జి రాజేందర్ రావు, జనరల్ సెక్రటరీ గా ఎం వెంకటరామిరెడ్డి, ట్రెజరర్ గా ఐ దయాకర్, అడ్వైజర్స్ గా కంటీకర్ మహేష్, సి లోహిత్ రెడ్డి, ఎస్ వెంకటేశ్వరరావు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సూచనల మేరకు, దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ జయంతి



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 19 (నినాదం) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవరపల్లి డివిజన్ పరిధిలోని శివాజీ విగ్రహానికి పూలమాల తో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బానిసత్వంలో ఉన్న ప్రజల్లోనీ ఆత్మగౌరవాన్ని నింపి, 'మన రాజ్యం' అనే భావనను కలిగించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారు. శత్రువుల ఇంటి మహిళలను కూడా తల్లులుగా గౌరవించిన గొప్ప సంస్కారం ఆయనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్, మహాదేవపురం ప్రాంతాలలో నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహరాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని, సమాజంలో న్యాయం, ధర్మం కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు ప్రసాద్, మధుసూదన్, రఘు, సురేందర్, దేవరాజు, గంగారం, ప్రవీణ్, దిలీప్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, మోట శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**శ్రీ భైరవ సహిత వీరాంజనేయ స్వామి దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి (దూలపల్లి క్రాస్ రోడ్) వద్ద వెలసిన శ్రీ భైరవ సహిత వీరాంజనేయ స్వామి ఆలయం కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మిదేవేందర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, ఉదయ్, సంఘం రెడ్డి మరియు ఇతర సభ్యులు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



**కాప్రా, ఫిబ్రవరి 19 ( నినాదం) :** ఎన్ ఎఫ్ సి లో పనిచేస్తున్న సుమారు 350 మంది కాంట్రాక్ట్ కార్మికులు నిన్న ఉదయం నుంచి సమ్మెకు దిగిన నేపథ్యంలో వారి పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ కార్మిక మంత్రిత్వ శాఖ అధికారులు, ఎన్ ఎఫ్ సి ఉన్నతాధికారులు మరియు కాంట్రాక్టర్లతో కలిసి కాన్ఫరెన్స్ హాల్లో చర్చలు నిర్వహించడం జరిగింది. ఈ చర్చల్లో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొని కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయన జోక్యంతో సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆగిపోయిన జీతాలు చెల్లించడం మరియు ఇతర కార్మిక సంక్షేమ అంశాలపై స్పష్టమైన హామీలు ఇవ్వడం జరిగింది. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ బి కాలనీ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి, కనుకుల రజినీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయమే విజయం మంత్రం!

## మంత్రులకు అధిష్ఠానం దిశానిర్దేశం.. అడ్లూరికి అధిష్ఠానం అభినందన

**ధర్మపురి ఫిబ్రవరి 19 ( నినాదం )**

"సమన్వయంతో పని చేయండి... ఫలితాలు సాధించండి..." అంటూ రాష్ట్ర మంత్రులకు కాంగ్రెస్ అధిష్టానం స్పష్టమైన సందేశం ఇచ్చింది. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఘనవిజయాలు సాధించాలని హైకమాండ్ ఆదేశించింది. ఢిల్లీలో గురువారం జరిగిన కీలక సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర కేబినెట్‌పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కే.సి. వేణుగోపాల్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్తో పాటు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై సమీక్షిస్తూ... "గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు సానుకూలం. కానీ అదే జోరు కొనసాగాలి" అని హైకమాండ్ స్పష్టం చేసినట్లు సమాచారం.





రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో శాతం వంద ఫలితాలు సాధించాలని సూచించారు.

**అడ్లూరికి ప్రత్యేక అభినందనలు**

ధర్మపురి నియోజకవర్గంలో 149 గ్రామ పంచాయతీల్లో 108 స్థానాలు కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు గెలుచుకోవడం, మున్సిపాలిటీలో 15 స్థానాలకు 15 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పట్ల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు.

**సంక్షేమ పథకాలే ఆయుధం**

రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి మంత్రి తన శాఖ పనితీరును సమర్థంగా వివరించాలని హైకమాండ్ సూచించినట్లు తెలిసింది. అంతర్గత విభేదాలకు తావివ్వకుండా సమన్వయంతో ముందుకు సాగాలని హెచ్చరిక జారీ చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.
రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలన్నదే లక్ష్యమని, రెండేళ్ల పరిపాలనపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని అగ్రనేతలు పేర్కొన్నట్టు సమాచారం.



## ఘనంగా మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు

### ఓటమి ఎరుగని వీరుడు చత్రపతి...

### జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్

**హిందూ సామ్రాజ్య స్థాపకుడు శివాజీ..**
**ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు**

**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (నినాదం)**

హిందూ సామ్రాజ్య స్థాపకుడు పోరాట యోధుడు మరాఠా వీరుడు ప్రతి స్త్రీని తన తల్లిగా భావించి మాతృ మూర్తి పట్ల గల అభిమానాన్ని సమాజానికి తెలియజేసిన మహాపురుషుడు శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, ఆరె కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు అన్నారు. గురువారం చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల ఇందిరా నగర్ స్టేజి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ 390 పైగా యుద్ధాలు చేసి ప్రతి ఒక్క యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరుగని మహా యోధుడు అని శౌర్యం పరాక్రమం ధర్మ పాలనకు చత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రామారావు వచ్చినటువంటి ప్రముఖులకు శాలువాతో సన్మానం చేసి సాధరంగా ఆహ్వానించారు. రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు ఇంగిలే ప్రభాకర్ రావు బాబురావు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యం ప్రపంచ దేశాలకు దాటిన మహా పురుషుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని పర స్త్రీల పట్ల శివాజీ వ్యవహరించిన తీరును ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు. అనంతరం ర్యాలీగా వచ్చిన పసునూటి శివ ముఖ్య అతిధిగా మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కౌన్సిలర్ కొలకాని రాజకుమారి– రాజు కొలుగూరి సురేష్ కుడితాది తిరుపతి ప్రముఖులు అందరూ చత్రపతి యుద్ధ నైపుణ్యాన్ని తన పరాక్రమాన్ని తెలియజేస్తూ వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు. దేశ అభివృద్ధి కొరకు పాటుపడిన చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ప్రాంత అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. అందరం కలిసి కట్టుగా ఉండి ప్రాంత అభివృద్ధి చేసుకోవాలని కోరారు మొట్టమొదటి సారిగా హిందూ సామ్రాజ్య స్థాపకుని యాత్రలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, సలీం శ్రీకాంత్,తిరుపతి,వెంకటేష్ వినయ్, రాకేష్, చింటు రంజిత్, విష్ణు ఆరే సంక్షేమ సంఘం నాయకులు చత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు యువత పెద్ద సంఖ్యలో,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దైవభక్తికి, ధీరత్వానికి మారుపేరు ఛత్రపతి శివాజీ మహారాజ్

**కరీంనగర్, ఫిబ్రవరి 19(నినాదం)**



ధైర్యానికి, దేశభక్తికి, దైవ భక్తికి, ధీరత్వానికి మారుపేరు.. నవతరానికి ఒక స్ఫూర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా శివాజీ యూత్ కమిటీ సభ్యులు శివకుమార్ ఆధ్వర్యంలో 14వ డివిజన్ పద్మనగర్ లో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాజీ యూత్ కమిటీ సభ్యులు శివకుమార్ 14వ డివిజన్ యువకులు, మహిళలు,పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## నిత్య యోగ సెంటర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ను నిత్య యోగ సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని అర్థిదారుల సంఘం లో నిత్య యోగ సాధన సమితి గురువు మత్స్యగిరి నరహరి, అర్థిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో చైర్మన్గా ఎన్నికైన ప్రశాంత్ కుమార్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొదటిసారి స్థానికులకు మున్సిపల్ చైర్మన్ గా అవకాశం వచ్చిందని గత పది సంవత్సరాలుగా వార్డు కౌన్సిలర్ పదవిలో ఉండి తన వార్డును ఎంతో అభివృద్ధి చేసిన ప్రశాంత్ కుమార్ నేడు జమ్మికుంట మున్సిపాలిటీకి చైర్మన్గా ఎన్నిక అవడం సంతోషంగా ఉందని అన్నారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సానిటరీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు.

**ప్రజలకు మెరుగైన పాలన అందించాలి...**
**జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు...**

జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన దిలీప్ కుమార్ పట్టణ ప్రజలకు మెరుగైన పాలన అందించి వారి మన్ననలు పొందాలని అన్ని



వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్ కోరారు. అర్థిదారుల సంఘంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యాపారులు దిలీప్ గతంలో చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా పట్టణాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని వారికి అండగా ఉంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు బచ్చు వీర లింగం అయిత యుగేందర్ ఆర్థిదారులు రామ్ రెడ్డి రవీందర్ రెడ్డి కందాల తిరుపతి వీరారెడ్డి తోపాటు యోగా సభ్యులు చిదురాల శ్రీనివాస్ లక్ష్మి జిరాక్స్ రమేష్ డీలర్ వెంకన్న ముంజల స్వామి గౌడ్ ముక్కా జగదీశ్వర్ తోపాటు పలువురు యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు హుండీ ఆదాయం రూ.కోటి 16 లక్షలు

**మల్యాల, ఫిబ్రవరి 19( నినాదం):**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో గురువారం హుండీలో లెక్కించారు. ఆలయ ఈవో శ్రీకాంత్ రావు పర్యవేక్షణలో 43 రోజుల గాను 14 హుండీలు విప్పి లెక్కించగా ఒక కోటి 16 లక్షల 4 ,438 రూపాయలు నగదు సమకూరగా అలాగే విదేశీ కరెన్సీ 199, మిశ్రమ బంగారం వెండి నీ సిల్ చేసి హుండీలలో భద్రపరచడం జరిగిందని ఆలయ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఆలయ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజ మొగిలి, ఏఈవో హరిహర నాథ్, ఆలయ పర్యవేక్షకులు సునీల్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, ఆలయ సిబ్బంది, ఏఎస్ఐ శ్రీనివాస్, శ్రీ లలిత సేవా ట్రస్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేటర్ హీనా పర్వీన్‌ను సన్మానించిన మైనార్టీ నాయకులు

**కరీంనగర్,ఫిబ్రవరి 19(నినాదం)**

30 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ నుండి 33 వ డివిజన్ హుస్సేనీపుర కార్పొరేటర్ గా హీనా పర్వీన్ (ఇక్రాం సికిందర్) గెలుపు ముస్లిం సమాజానికి ఎంతో అవసరం అని జిల్లా మైనారిటీ చైర్మన్ తాజోద్దీన్ అన్నారు. జిల్లా మైనారిటీ పక్షాన కార్పొరేటర్ హీన పర్వీన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాజోద్దీన్ మాట్లాడుతూ, కొన్ని తోక పార్టీలు చెయ్యబట్టి 30 సంవత్సరాల నుండి ఇక్కడ గెలువ లేక పోయారు. కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా చాలా మంది గెలిచారు. 30 సంవత్సరాల తర్వాత భారీ మెజారిటీ తో గెలిచిన 33 వ డివిజన్ కార్పొరేటర్ హీనా పర్వీన్ భర్త ఈక్రమ్ సికిందర్ ను కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు సన్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమం లో నేహాల్ అహ్మద్ లయాఖ్, ఖాద్రీ అబ్దుల్ రహ్మాన్, మొహమ్మద్ కలిమొద్దీన్, సయ్యద్ కరీం, ఆమేర్ బషీర్, అబ్దుల్ బారి, అజీం, ఖలీల్ పాషా, ముజాహిద్, ఆరిఫ్ ఖాన్, మతీన్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఎస్‌బీఐ లైఫ్

### రూ. 3.25 లక్షల బీమా చెక్కు పంపిణీ

**జమ్మికుంట, ఫిబ్రవరి 19: (నినాదం)**



వీణవంక మండలంలోని, కోర్కల్ గ్రామానికి చెందిన బుడిగే లింగమ్మ కుటుంబానికి ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ అండగా నిలిచింది. గత మూడు సంవత్సరాల క్రితం లింగమ్మ ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 'స్మార్ట్ బచత్ ప్లాన్' కింద ఏటా రూ. 15,000 చెల్లించేలా పాలసీ తీసుకున్నారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆమె పాము కాటుకు గురై అకాల మరణం చెందారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ముందుకు వచ్చి, మృతురాలి భర్త బుడిగే కొమురయ్యకు రూ. 3.25 లక్షల విలువైన బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ టెరిటరీ మేనేజర్ భీమని రమేష్ బాబు తన చేతుల మీదుగా ఈ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపద సమయంలో బీమా పాలసీలు కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్, ఎస్‌బీఐ లైఫ్ మిత్ర కర్ర రమణారెడ్డి మరియు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం

### అబద్ధపు వాగ్దానాలతో గెలిచిన బిజేపీ

### కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్

**కరీంనగర్, ఫిబ్రవరి 19(నినాదం)**

రాబోయే రోజుల్లో నగరపాలక సంస్థను నడిపించడంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ నగరాన్ని అభివృద్ధి వైపు నడిపించడానికి ప్రెస్ మీడియా సోదరులతో కలిసి పని చేస్తాము అని కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్ అన్నారు. గురువారం రోజున ఆర్ అండ్ బి అతిథి గృహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అంజన్ కుమార్ మాట్లాడుతూ,ఫోర్త్ ఎస్టేట్ లో భాగస్వాములైన మీరు, మేము కలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసిస్తున్నాము.భారతీయ జనతా పార్టీ అబద్ధపు వాగ్దానాలతో నగరపాలక సంస్థ గెలవడం వారి యొక్క ప్రచారాలతో వారు చెప్పిన విధంగా నిలబడి కొట్లాడి ఈ నగరాన్ని అభివృద్ధి వైపు నడిపించడానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన గెలిచిన కార్పొరేటర్లు అందరు సమిష్టిగా పోరాడి నగరాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నాను,అన్నారు.గతంలో అవినీతిమయమైన నగరపాలక సంస్థ మళ్లీ అవినీతి పాలన రాకుండా నిటారుగా నిలబడి ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ముందుండి పోరాడుతామని తెలియజేస్తున్నాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ , దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో నగరానికి అభివృద్ధి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తాము ప్రజలకు కావలసిన మౌలిక వసతులు రోడ్లు అన్ని విభాగాలకు సంబంధించి చురుగ్గా పాల్గొని అభివృద్ధి విషయంలో మేము ముందుంటాం అన్నారు.కాంగ్రెస్ నేత ఆకుల నర్మదా నరసయ్య మాట్లాడుతూ, నిన్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, పై మాజీ మేయర్, ప్రస్తుత డిప్యూటీ



మేయర్ వై.సునీల్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. నాడు వెలిచాల జగపతిరావు తీసుకువచ్చిన పథకాల ప్రకారమే నేడు నగరంలో మంచినీటి సరఫరా లాంటి పలు అభివృద్ధి కొనసాగుతుంది గుర్తు చేశారు.రాజేంద్ర రావు పై సునీల్ రావు చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని,నూతన కార్పొరేషన్ లో పాలకవర్గ సభ్యులు అవినీతి లేకుండా చూసే బాధ్యత మాపై ఉంది జగపతిరావు, రాజేందర్ రావు పెట్టిన భిక్షను మరిచిపోయి అవినీతి మచ్చలేని ఆ కుటుంబం గురించి మాట్లాడడం సునీల్ రావు కు మంచిది కాదు అన్నారు.గతంలో అవినీతి పరిపాలన చేసిన వ్యక్తి మళ్ళీ డిప్యూటీ మేరుగా రావడం పట్ల ప్రజలు నవ్వుతున్నారు మళ్ళీ అవినీతి పరిపాలన వస్తుందా అని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారు రాష్ట్రంలో మా పార్టీ అధికారంలో ఉంది, అభివృద్ధి మా ద్వారానే సాధ్యం అవుతుంది అని ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, వరాల నరసింగం, గుమ్మడి రాజకుమార్, గంట శ్రీనివాస్, పడాల అజయ్, కాంతార జగన్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, చాడగోండ కవిత బుచ్చిరెడ్డి, ఆకుల నందిని ఉదయ్, కళ్లేపెల్లి శారద బాలరాజు, మహమ్మద్ ఆఫీన్ ఇక్రమ్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ ఇమాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం

### డైవర్ట్ పాలిటిక్స్, డ్రామా పాలిటిక్స్ బండికి వెన్నతో పెట్టిన విద్య

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

**కరీంనగర్, ఫిబ్రవరి 19(నినాదం)**



డైవర్ట్ పాలిటిక్స్,డ్రామా పాలిటిక్స్ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు వెన్న తో పెట్టిన విద్య అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో కలసి మాట్లాడారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ బీఆర్ఎస్ తో రహస్య ఒప్పందం చేసుకొని ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, మా సందాన మేము కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో క్యాంపు పెట్టుకుంటే ఆగమేఘాల మీద ఇండిపెండెంట్ లకు బీజేపీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని నరేందర్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ ప్రజలు బీజేపీ ఎంపి, బీజేపీ ఎమ్మెల్సీ, బీజేపీ మేయర్ ను గెలిపించారని ఇప్పటివరకు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలకు చేసిందేమీ లేదని ఇప్పటికైనా మొన్న కేంద్ర ప్రభుత్వం ద్వారా చేస్తామని అనేక హామీలు ఇచ్చారని వాటన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్స రాలుగా చిత్తశుద్ధితో పని చేస్తుందని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరస్తుందని ఇంకా మిగిలిపోయిన పథకాలు అమలు చేస్తామని అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మీ చిత్తశుద్ధిని ప్రదర్శించమని నరేందర్ రెడ్డి కోరారు. ఇప్పటికైనా విజ్ఞులైన ప్రజలు బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో కార్పొ రేటర్లు మల్లికార్జున రాజేందర్, గంట శ్రీనివాస్,వరాల నర్సింగం,పర్వతం మల్లేశం,కాంతాల జగన్ రెడ్డి,ఎండి చాంద్,ఎండి లయక్,ముల్కల కవిత,జ్యోతిరెడ్డి,వీర దేవేందర్, బషీర్,భారీ,కీర్తి కుమార్, హనీఫ్,ఫజల్, జమీ ల్, యోనా, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అలుపెరుగని పోరాట యోధుడు చత్రపతి శివాజీ

### విలాసాగర్ గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్..

### ఘనంగా శివాజీ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (నినాదం)**

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో పోరాట యోధుడు హిందూ సామ్రాజ్య వ్యవస్థాపకుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విలాసాగర్ గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ మాజీ సర్పంచ్ తిప్పారపు బాపురావు బీసీ సంఘం నాయకులు వజ్జపల్లి శ్రీనివాస్ తోపాటు ఆరే కుల సంఘం నాయకులు చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటమి ఎరుగని ధీరుడు స్త్రీ జాతిని గౌరవించే యోధుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు. నేటి యువత చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని స్త్రీని గౌరవించే విధంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. చత్రపతి ఆశయాలను కొనసాగించే విధంగా మనం ముందుకు వెళ్లాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు సమ్మరావు తిప్పారపు ఉత్తంకుమార్ అడగొని యాదగిరి మోరే రాజన్న వార్డు సభ్యుడు మోరే మధు కుడుతాల మల్లయ్య తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**కరీంనగర్, ఫిబ్రవరి 19(నినాదం)**



జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో గురువారం రోజున హిందూ హృదయ సామ్రాట్, భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల జెండా గద్దె ప్రాంగణం వద్ద ఈ వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాజీ సేన నేతలు మాట్లాడుతూ, హైందవ ధర్మ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన యోధుడు , హిందుత్వమే నినాదంగా , స్వధర్మమే ప్రధానంగా భారతజాతిలో స్వాభిమానాన్ని నింపిన వీరుడు , భవాని మాత ఆజ్ఞతో భారత జాతిని ముష్కరుల నుండి రక్షించిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానంతరం తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన, ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిందం నరసయ్య, అధ్యక్షులుగా కొత్తూరి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా కన్నం సాయి కృష్ణ , ఉపాధ్యక్షులుగా కొట్టాల శ్రీనివాస్, కాదర్ల శ్రీనివాస్ , కురుక్కల స్వామి, కార్యదర్శులుగా చిందం అంజి, జంగపల్లి వినయ్, బుట్టి వెంకటేష్, ఎలుక మురళి , కోశాధికారిగా వంగల మధు , సంయుక్త కార్యదర్శులుగా వకులభరణం శ్రీధర్, దామోదరాచారి , దురిశెట్టి మురళి , నేదునూరప్రదీప్ , ప్రచార కార్యదర్శిగా గర్షకుర్తి ప్రదీప్ లతోపాటు ముఖ్య సలహాదారులుగా బొంతల కళ్యాణ్ చంద్ర , దురిశెట్టి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివాజీ సేన అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొత్తూరి శ్రీనివాస్, కన్నం సాయి కృష్ణలు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలోనే ప్రప్రదమంగా ఏర్పాటు చేసిన శివాజీ సేన లో బాధ్యతలు నిర్వర్తించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఆకర్షణీయమైన చత్రపతి శివాజీ విగ్రహాన్ని వీలైనంత తొందరలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు భావితరాలకు గుర్తుండిపోయేలా ఇక్కడి ప్రాంతంలో ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ పేరిట మహనీయుల విగ్రహాలను ఇక్కడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య , శివాజీ సేన బాధ్యులు కొత్తూరి శ్రీనివాస్ , కన్నం సాయి కృష్ణ , కొట్టాల శ్రీనివాస్, కాదర్ల శ్రీనివాస్ , కురుక్కల స్వామి, వంగల మధు , దామోదరాచారి , బూట్ల కర్ణాకర్, వెంకటరమణ బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు

## బీజేపీలో చేరిన కార్పొరేటర్ సొగాని కొమురయ్య యాదవ్



**కరీంనగర్, ఫిబ్రవరి 19(నినాదం)**

నగరపాలక సంస్థ 10వ డివిజన్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన సొగాని కొమురయ్య యాదవ్ గురువారం బీజేపీలో చేరారు. హైదరాబాద్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు సమక్షంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు.కొమురయ్య మాట్లాడారు. నగర అభివృద్ధి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కొమురయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో మేయర్ కొలగాని శ్రీనివాస్, డ్యూపూటి మేయర్ యాదగిరి సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలు తగ్గించాలి

## కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, ఫిబ్రవరి 19(నినాదం):** గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖలపై ప్రోగ్రాం అధికారులు,మండల వైద్యాధికారులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు మరణాలను తగ్గించాలని, భృణ హత్యలను నివారించాలని, క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహించాలని, లింగ నిర్ధారణ చేయడం నేరమని, తెలియజేసే విధంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ, అన్ని శాఖల సమన్వయంతో, అవగాహన కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆడపిల్లలను సంరక్షించాలని, ప్రస్తుత ఆధునిక వైద్యశాస్త్రంలో సాధించిన ప్రగతి వలన గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిని పరీక్షించేందుకు, అనేక ఆధునిక వైద్య పరికరాలు, సౌకర్యాలు ప్రక్రియలు పరీక్షలు చౌకగా అందుబాటులో ఉన్నందున, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి దుర్వినియోగం చేస్తున్నారని, దీనిని అరికట్టేందుకు, ప్రభుత్వం (నియంత్రణ మరియు దురుపయోగ నివారణ చట్టం) 1994 పిసిపిఎన్డిటి, ప్రవేశపెట్టి క్షేత్రస్థాయిలో నిఘ,తఖీలు నిర్వహించి, పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మరింత వేగంగా జిల్లాలో ఈ చట్టంపై అవగాహన కల్పించాలని, ఆయన సూచించారు. అందుకు క్షేత్రస్థాయిలో అంగన్వాడి , ఆశ కార్యకర్తలు సిడిపిఓలు




మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో కలిసి పనిచేసి ఈ చట్టంలో పక్కాగా అమలు చేయాలని సూచించారు. అందుకు పోలీస్ యంత్రాంగం సహాయం తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారంతో పాటు చిన్న పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్య బోధనలు అందించాలని, స్త్రీ,శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పక్కాగా క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ తనిఖీ చేయాలని ఆదేశించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఆడపిల్లలను సంరక్షించాలని, భృణ హత్యలకు అస్సలే పాల్పడవద్దని, పుట్టే శిశువు ఆడ, మగ అయినా స్వీకరించాలని, అందుకు స్వచ్ఛంద సంస్థలు, జిల్లా స్థాయి కమిటీలు, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పని చేస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పక్కాగా ఈ చట్టంపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, ప్రతి మాసము క్రమం తప్పకుండా ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న హాస్పిటల్స్ ను గుర్తించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సంక్షేమ శాఖ అధికారిని సబిత, సిడబ్ల్యూసి చైర్పర్సన్ నాగవాణి, అన్ని మండలాల వైద్య అధికారులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధిపై దృష్టి పెట్టండి

## కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం):** నల్గొండ నగర పాలక సంస్థ నూతన మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ మహమ్మద్ లు బుధవారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మేయర్ డిప్యూటీ మేయర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసి, గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

# రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

## కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం):** కార్యాలయ రికార్డులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం అయన కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ తో సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ సెక్షన్, ఇతర విభాగాల సహాయకుల వద్దకు వెళ్లి రికార్డులు, ఫైళ్లు, తదితర వివరాలను అడిగారు. అంతేకాక భూ భారతిలో ఎన్ని ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని ? సంబంధిత సెక్షన్ క్లర్క్‌ను ఆరా తీశారు. సిబ్బంది కార్య స్థానంలో ఉండాలని చెప్పారు. కార్యాలయ రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కొత్త రేషన్‌కార్డు నిమిత్తం పెల్లిపాకలకు చెందిన పాక వెంకటయ్య కార్యాలయానికి రాగా, వివరాలను అడిగి తెలుసుకుని వెంకటయ్య దరఖాస్తు పరిశీలించి చర్యలు తీసుకోవాలని డి టి కి సూచించారు.

# బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

## రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం):** బత్తాయి సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష అన్నారు. బత్తాయి రైతుల తో రైతు ఉత్పాదక సంస్థ ఏర్పాటు ద్వారా వారికి లాభం చేకూర్చేందుకు ఉద్దేశించి గురువారం కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొనే నిమిత్తం జిల్లాకు వచ్చిన ఆమె గుర్రంపోడు మండలం, బ్రాహ్మణగూడెం లో బత్తాయి రైతు శ్రీనివాస యాదవ్ జీవ ఎరువులను వినియోగించి అధిక దిగుబడులను సాధిస్తున్నారని తెలుసుకొని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తో కలిసి రైతు శ్రీనివాస యాదవ్ బత్తాయి తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ప్రసిద్ధి అని, అయితే వివిధ కారణాల వల్ల ఇటీవల కాలంలో జిల్లాలో బత్తాయి సాగు పూర్తిగా తగ్గిపోయిందని, రైతులు పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు, అలాగే నాబార్డు సహకారంతో రైతు ఉత్పాదక సంస్థల ను ఏర్పాటు చేసి రైతులకు మేలు చేసేందుకు , అధిక లాభాలు పొందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బత్తాయిలో జీవ ఎరువులు వాడడం వల్ల లాభాలు పెరిగే అవకాశం ఉందని శ్రీనివాస్ యాదవ్ బత్తాయి క్షేత్రాన్ని పరిశీలించిన తర్వాత అర్థమైందని, అందువల్ల రైతులు బత్తాయి సాగులో సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కాగా రైతు శ్రీనివాస యాదవ్ తన 8 ఎకరాల పొలంలో జీవ ఎరువులను ఉపయోగించి బత్తాయి సాగు చేస్తు లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ సందర్భంగా వర్మి కంపోస్టు, జీవ ఎరువులు, పురుగులను నియంత్రించే మందులను వీరు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ప్రొఫెసర్ ఆరిఫ్ ఖాన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, ఉద్యాన అధికారి అనంతరెడ్డి ఉన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చాం

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ ఫిబ్రవరి 19 (నినాదం):** మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని వేములపల్లి మిర్యాలగూడ మండలాల్లో సల్కునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు పగిళ్ళ నాగమ్మ- దుర్గయ్య, తకెళ్ళపాడు గ్రామానికి చెందిన లబ్ధి దారులు చెవగోని వెంకన్న నూతన ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నరసంవత్సరాలలో 3,500 ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరిగిందన్నారు. మిర్యాలగూడ పట్టణంలో 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నీరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వదించారని అన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, దిరావత్ స్కైలాబ్ నాయక్, పుట్టల కృపయ్య , తక్కెలపాడు మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్,సల్క నూర్ సర్పంచ్ సతీష్ తకెళ్ళపాడు సర్పంచ్ చిటికల సుజాత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటులో వివాదం



**అమరచింత, ఫిబ్రవరి 19 (నినాదం):** అమరచింత మండలం మస్తిపురం క్రాస్ రోడ్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటులో వివాదం చోటుచేసుకుంది. అమరచింత చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు దామోదర్, రాములు గురువారం మస్తీపురం క్రాస్ రోడ్ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. అక్కడే తన ఫ్లాట్ ఉందని అక్కడ విగ్రహం ఏర్పాటు చేస్తే తను కట్టబోయే కాంప్లెక్స్ కు విగ్రహం అడ్డుగా వస్తుందని ఇక్కడ ఏర్పాటు చేసేందుకు కుదరదని ప్లాటు యజమాని దేవరకొండ పాండు కమిటీ సభ్యులకు అడ్డరు తగిలాడు. కమిటీ సభ్యులు నచ్చజెప్పిన ఆయన వినలేదు. విగ్రహం ఏర్పాటులో ఏవైనా ఇబ్బందులు ఉంటే కమిటీ సభ్యులు తర్వాత చర్చించి నిర్ణయం తీసుకుంటారని ప్రస్తుతం ఇక్కడ శివాజీ ఫోటోకు పూలమాలు వేసి పూజలు చేస్తామన్న ఆయన వినలేదు. దీంతో కమిటీ సభ్యులు కౌన్సిలర్లు మరోసారి నిర్ణయం తీసుకుంటామని అక్కడినుంచి వెళ్లిపోయారు.

# మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణకు సన్మానం



**మిర్యాలగూడ ఫిబ్రవరి 19 (నినాదం):** మిర్యాలగూడ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ ను బహుజన ఉద్యోగులు గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ మాట్లాడుతూ జనరల్ స్థానంలో బీసీకి కేటాయించడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోపినాయక్, సోమలింగం,గుర్రం రమేష్, మెండే వెంకట్,అంబటి శ్రీనివాస్ నాగరాజు, వీరనారాయణ, శ్రీనివాస్ నాయుడు, పున్నవిజయ్, సాంబశివరావు, రచ్చ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ 'ప్రజా బాట'.. సమస్యల పరిష్కారమే ధ్యేయం

## సర్పంచ్ చొరవతో రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్లు ఏర్పాటు

**డోర్నకల్ /మరిపెడ, ఫిబ్రవరి 19(నినాదం):** విద్యుత్ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా గాలివారి గూడెం పంచాయతీ పరిధిలో "ప్రజా బాట" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ప్రజల విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో గ్రామ సర్పంచ్ నా రెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి తెలుసుకుని,వాటిని వెనువెంటనే పరిష్కరించడమే




లక్ష్యంగా మరిపెడ మండలం గాలివారి గూడెం పంచాయతీ పరిధిలో "ప్రజా బాట" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధి కారులు నేరుగా పాల్గొని గ్రామస్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.? ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మరిపెడ ఏడిఈ విజయ్ చంద్ర,ఏఈ పావని హాజరయ్యారు.వీరితో పాటు ఉప సర్పంచ్ బల్లెం ఎల్లయ్య,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు నా రెడ్డి శేఖర్ రెడ్డి పాల్గొని గ్రామంలో ఉన్న పలు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.?సమస్యల విన్నపమే కాకుండా,అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పనులను వెంటనే చేపట్టడం విశేషం.రెండు విద్యుత్ ట్రాన్స్ఫర్లను వేయించడం జరిగింది.

# బీసీ మహిళకు చైర్మన్‌గా.. అవకాశం కల్పించడం గొప్ప విషయం

## బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 (నినాదం):** ఉమ్మడి నల్గొండ జిల్లాలో మున్సిపల్ చైర్మన్ లుగా బీసీలకు 50 శాతం అవకాశం దక్కడం బీసీల సుధీర్ఘ పోరాట విజయమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించినందుకు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17 మున్సిపల్ చైర్మన్ లకు గాను బీసీలకు కాంగ్రెస్ పార్టీ 50 శాతం మున్సిపల్ చైర్మన్ లుగా అవకాశం కల్పించిందని గతంలో ఎన్నడూ లేని బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించారని అన్నారు.మేము ఎవరికీ వ్యతిరేకం కాదని మాకు రావలసిన వాటా కోసం మాత్రమే మేము ఉద్యమిస్తున్నామని అన్నారు. త్వరలో



జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు జనరల్ స్థానాల్లో అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండు నరేందర్ గౌడ్, బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య దోనేటి శేఖర్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

# సమయానికి రాని బస్సులు.. ప్రయాణికుల ఇబ్బందులు

**మిర్యాలగూడ ఫిబ్రవరి 19 (నినాదం):** ఆర్టీసీ బస్టాండ్ లకు బస్సులు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మండల కేంద్రం నుంచి సాయంత్రం సమయంలో రాత్రివేళలోమిర్యాలగూడ వైపు వెళ్ళే దేవరకొండ మిర్యాలగూడ డిపో బస్సులు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు అవస్థలకు గురవుతున్నామని వాపోతున్నారు. గతంలో బస్సులు సమయానికి రాకపోకలు కొనసాగించేయవని ఇటీవల సమయానికి రాకపోవడంతో పాటు వచ్చిన బస్సులలో ప్రయాణికులు అధిక సంఖ్యలో ఉండి బస్సులలో ఇబ్బంది పడుతూ నిలబడి ప్రయాణించవలసిన పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకొని హాలియా నుంచి మిర్యాలగూడ వైపు వచ్చే బస్సు సమయానికి వచ్చే విధంగా చూడాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే..



# మామ్ ఎక్స్‌ప్రెస్ టోల్ ప్లాజా నిర్లక్ష్యం..

## కూలీల ప్రాణాలతో చెలగాటం

## భద్రతా కార్డులు, ఇన్సూరెన్స్ లేని బతుకులు

## యాజమాన్యంపై మండిపడుతున్న బాధితులు


**మిర్యాలగూడ ప్రతినిధి ఫిబ్రవరి 19( నినాదం) :** నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై మాడుగులపల్లి మండల కేంద్రంలో జరిగిన ఘోర ప్రమాదం టోల్ ప్లాజా యాజమాన్యం యొక్క అట్టడుగు భద్రతా ప్రమాణాలకు అద్దం పడుతోంది మామ్ ఎక్స్‌ప్రెస్ టోల్ ప్లాజా పరిధిలో పనిచేస్తున్న కూలీలపైకి లారీ దూసుకెళ్లిన ఘటనలో పలువురు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండటం స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. డబ్బు వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రాణాలపై లేదా? హైవేపై పనులు జరుగుతున్నప్పుడు కనీస భద్రతా నియమాలు పాటించడంలో టోల్ ప్లాజా యాజమాన్యం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి వాహనదారులను అప్రమత్తం చేసేందుకు కనీసం హెచ్చరిక బోర్డులు గానీ, బారికేడ్లు గానీ ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు వాపోతున్నారు. ఈ ప్రమాదం నేపథ్యంలో టోల్ ప్లాజా వద్ద పనిచేసే కార్మికులు స్థానికులు



యాజమాన్యం ముందు కీలక డిమాండ్లను ఉంచారు. భద్రతా కార్డులు (సేఫ్టీ కార్డ్స్ ) విధి నిర్వహణలో ఉన్న ప్రతి కూలీకి అధికారికంగా భద్రతా గుర్తింపు కార్డులు జారీ చేయాలి. పక్కా ఇన్సూరెన్స్ హైవేపై ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న కూలీలందరికీ మామ్ ఎక్స్‌ప్రెస్ యాజమాన్యమే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి, బీమా సౌకర్యం కల్పించాలి ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్న బాధితుల వైద్య ఖర్చులన్నీ యాజమాన్యమే భరించాలి. వారి కుటుంబాలకు భారీ నష్టపరిహారం చెల్లించాలి.


**యాజమాన్యం బాధ్యత వహించాలి**

టోల్ గేట్ల వద్ద ముక్కుపిండి వసూళ్లు చేసే టోల్ ప్లాజా నిర్వాహకులు, తమ దగ్గర పనిచేసే కూలీల ప్రాణాలకు మాత్రం భద్రత కల్పించడం లేదని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి సరైన



రక్షణ కవచాలు, రిఫ్లెక్టివ్ జాకెట్లు, ఇన్సూరెన్స్ గ్యారెంటీ లేకపోతే పనులు నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం మిర్యాలగూడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీల పరిస్థితి విషమంగా ఉండటంతో, పోలీసులు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన టోల్ ప్లాజా యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రియురాలిపై దాడి



**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం):** కొంతకాలంగా తనను దూరం పెడుతుందన్న అక్కసుతో ప్రియురాలిపై సుత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘటన గురువారం సూర్యాపేట పట్టణంలోని స్నేహ నగర్‌లో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే నూతనకల్ మండలం అలుగునూర్ గ్రామానికి చెందిన యువతీ పొరుగు గ్రామానికి చెందిన యువకుడు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. యువతి తల్లిదండ్రులు ఇరువురి పెళ్లికి నిరాకరించడంతో పలుమార్లు పెద్ద మనుషులలో సైతం పంచాయతీ నిర్వహించారు. పలుమార్లు హెచ్చరించిన యువకుడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో తల్లిదండ్రులు సూర్యాపేట పట్టణంలోని స్నేహ నగర్‌లోని బంధువుల ఇంటి లో ఉంచగా నిందితుడు మాట్లాడుతానని నమ్మ బలికి సుత్తితో విచక్షణారహితంగా దాడి చేయ డంతో యువతి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోగా చుట్టుపక్కల వారు గమనించి ఆసుపత్రికి తరలించారు. నిందితుడు పారిపోవుటకు ప్రయత్నిం చగా చుట్టుపక్కల వారు పట్టుకొని స్తంభానికి కట్టేసి దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలాన్ని డిఎస్పి ప్రసన్నకుమార్ పట్టణ సిఐ రాజ శేఖర్‌తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాలనీలలో అనుమానంగా సంచరి స్తున్న వ్యక్తులపై నిఘా ఉంచి పోలీసులకు సమా చారాన్ని అందించాలని సూచించారు. నిందితునికి చట్ట ప్రకారం శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు

**కమలాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం):** మండల కేంద్రంతో పాటుగా పలు గ్రామాల్లో ఛత్రపతి శివాజి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గరజరిగిన జయంతి కార్యక్రమంలో మండల ఆరే క్షత్రియ మండల కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. శివాజి విగ్రహనికి పూల మాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి



పంపిణీ చేశారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మర్రిపల్లిగూడెం గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు.ఉప్పల్ గ్రామంలో ఘనంగా శివాజి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లాండిగే లక్ష్మణ్ రావు, మాజి జడ్పీటీసీ వలిగే సాంబారావు, నాయకులు కదం రాములు, మండల ఆరే క్షత్రియ నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

## యూనియన్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ నీలా కుమార్

**అమరచింత, ఫిబ్రవరి 19 (నినాదం):** వనపర్తి జిల్లా అమరచింత మండలం మస్తిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా అమరచింత మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ నీలా కుమార్ గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల అకౌంట్స్ గురించి,



పొదుపు వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి పొదుపుని అలవాటు చేసుకోవాలి ఖాతాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకటన్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య....

# దేశ సమగ్రతకు తోడ్పడుతుంది

### విద్యార్థులు మొబైల్ ఫోన్లు వాడడం వల్ల... ప్రత్యక్ష అనుభవాలు మరుగున పడతాయి: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 19 (నినాదం):** విలువలతో కూడిన విద్య, నైతికత అనేది దేశ సమగ్రతకు తోడ్పాటునందిస్తుందని, మొబైల్ ఫోన్లు వాడకం ద్వారా ప్రత్యక్ష అనుభవం, కార్యకలాపాలు మరుగున పడుతున్నందున ప్రత్యక్ష కార్యక్రమాలు విద్యార్థులకు అవసరమని గవర్నర్ నొక్కి చెప్పారు.గురువారం జీడిమెట్లలో బిడిఎల్ అధ్వర్యంలో నిర్మించబడుతున్న "భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్" శిక్షణా కేంద్రమును గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ అందమైన ప్రకృతి లో ఈ నిర్మాణాన్ని చేయడం అనేది ప్రకృతి ఇచ్చిన వరమన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో పాటు రెడ్ క్రాస్, ఎన్.సి.సి వంటి ఇతర సంస్థలతో కూడా భాగస్వామ్యం చేసుకుంటూ దేశ బలోపేతానికి పాటు పడాలని కోరారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత లాగే, 'విద్యా సామాజిక బాధ్యత' కూడా ఉండాలని కోరారు. కేవలం మంచి డాక్టర్లు, ఇంజనీర్లను మాత్రమే కాకుండా, బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేయడం ముఖ్యమని చెప్పారు. నేటి తరం పిల్లలు ఎక్కువ సమయం ఫోన్ స్క్రీన్లకే పరిమితమవుతున్నారు కాబట్టి ప్రాపంచిక జ్ఞానంతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ముందస్తుగా ప్రభుత్వ మరియు ప్రైవేట్



విద్య సంస్థలకు సంబందించి కార్యాచరణను ప్రణాళికాబద్ధంగా తయారు చేసుకొని వివిధ కార్యక్రమాలు, చర్చలు, క్రీడలలో విద్యార్థులు విరివిగా పాల్గొనెటట్టు చేయడము ద్వారా ఈ విద్యార్థులే రేపటి యువతగా దేశ అభివృద్ధి లో వనరులుగా మారుతారన్నారు. సామర్థ్యంతో పాటు సహృదయం కలిగి ఉండటం చాలా ముఖ్యమని ఈ క్యాంపస్‌ను ఒక గొప్ప శిక్షణ కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ఇది ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షించారు. బిడిఎల్ వారి సౌజన్యంతో నిర్మించే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కేంద్రానికి బాడెన్ పావెల్ మెమోరియల్ హాల్ అని పేరు పెట్టుకోవడం ఎంతో హర్షనీయమన్నారు. ఈ క్యాంపస్‌ను ఒక గొప్ప శిక్షణ కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ఇది ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలవిద్యార్థులందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షించారు.తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం. దాన కిషోర్ ఐఏఎస్ మాట్లాడుతూ దేశ సేవలో మనల్ని మనం పునరంకితం చేసుకోవాలని, అందుకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఒక సదావకాశమని అన్నారు. ఇంతకు పూర్వం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో కేవసం 17500 మంది మాత్రమే ఉండేవారని, కాని ఇప్పుడు అదనంగా 36 వేల మంది విద్యార్థులు ఇందులో చేరారని తెలిపారు. వీరికి మెరుగైన శిక్షణ కార్యక్రమాలు చేపట్టెందు శిక్షణ కేంద్రాన్ని నిర్మించేందుకు బిడిఎల్ వారు ముందుకలు వచ్చి ఆర్థిక చేయుత అందించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కేంద్ర నిర్మాణానికి గరిష్టంగా రెండు నుంచి మూడు నెలల్లో పూర్తి చేయాలని, అది పూర్తయిన తర్వాత, మనం కొన్ని క్యాంపులు నిర్వహించాలి, దానికి గౌరవ గవర్నర్ గారు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నారు. జాతీయ సమైక్యత కోసం మన విద్యార్థులను పాఠ్యపుస్తకాలు, సోషల్ మీడియాకే పరిమితం చేయకుండా మరింత మెరుగైన పౌరులు గాతీర్చిదిద్దేందుకు మనల్ని మనం అంకితం చేసుకోవాలన్నారు. విద్యార్థులంతా ఎంతో గర్వించదగిన భారతీయ భవిష్యత్తు పౌరులుగా ఎదిగి, మన దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఇ. నవీన్ నికోలస్ ఐఏఎస్, జాయింట్ సెక్రటరీ బిఎస్జీ డాక్టర్ బి.ఎస్. శర్మ పాల్గొన్నారు, బిడిఎల్ డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ గాయత్రి ప్రసాద్ , జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) విజయేందర్ రెడ్డి , ఆర్డిఒ శ్యామ్ ప్రకాష్ , జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్ కుమారి , సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను పెంపొందించేందుకు

# వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం):** విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ, వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రంలోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ లో యంగ్ ఇన్నోవేటర్స్ ఇన్ యాక్షన్ పేరుతో గురువారం "ఆవిష్కార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనల నమూనాలను ఎంతో ఆసక్తితో తిలకించారు. లాభదాయకమైన కూరగాయల పంటల సాగు, సోలార్ వినియోగం, పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే సాధనాలు, కాలుష్య నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు, ఆరోగ్యకరమైన ఆహారం, సన్ డయల్, అంతరిక్ష పరిశోధన నమూనాలు తదితర అంశాలపై సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను జోడిస్తూ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఒక్కో ఎగ్జిబిట్ ను సందర్శిస్తూ, వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం తరగతి గది, పుస్తకాలకే పరిమితం కాకుండా అనేక అంశాలలో విద్యార్థులు సైన్స్ ఫేర్ లో పాల్గొని తమ ప్రతిభను చాటడం ఎంతో గొప్ప విషయమని, ఈ దిశగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని కొత్తకొత్త ప్రయోగాలు చేసేలా తోడ్పాటును అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంతోష్, శ్రీదేవి, ప్రిన్సిపాల్ ఆంథోని, లత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు

# పరిష్కరించేందుకు కృషి

### జోగులాంబ జిల్లా కలెక్టర్ బి.. యం సంతోష్




**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం)** జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ గురువారంఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సేవలు, వివిధ సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపకరణాలు, సర్టిఫికెట్లు, యూడీఐడి కార్డులు వంటి అంశాల్లో దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 3వ శనివారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి హాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు హాజరై దివ్యాంగులకు అవసరమైన సేవలు అందజేస్తారు. ప్రస్తుతం ప్రజావాణి కార్యక్రమంలో దివ్యాంగుల ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తున్నప్పటికీ వారి యొక్క అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక గ్రీవెన్స్ అవసరమని భావించి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు నిర్దేశిత తేదీల్లో ఈ ప్రత్యేక గ్రీవెన్స్ ను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## సాయంత్రం 6 తర్వాతే వైన్ షాపుల

# పర్మిట్ రూములలోకి అనుమతి

### వైన్ షాప్ నిర్వాహులకు మరోసారి స్పష్టం చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, ఫిబ్రవరి 12 (నినాదం)** మునుగోడు లో వైన్ షాపుల సమయపాలన నిర్వహణ తీరును పరిశీలించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల తర్వాతే వైన్ షాపులు పర్మిట్ రూములోకి అనుమతి ఇవ్వాలని ఆలోపు ఎట్టి పరిస్థితులలో పర్మింట్ రూములోకి అనుమతించవద్దని మణుగూరు ఎమ్మెల్యే కోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కరాకండిగా నిర్వాహకులకు మరోసారి స్పష్టంగా తెలియజేశారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ లో ఉన్న వైన్ షాప్ వద్ద ఆగి పరిసరాలను పరిశీలించారు.. సాయంత్రం 6 గంటల వరకు పర్మిట్ రూమ్ లో గాని చుట్టు పరిసరాల ప్రాంతాల్లో ఎవ్వరు కూడా మందు తాగొద్దని వైన్ షాప్ నిర్వాహకులకు గురువారం మరో మారు గట్టిగా చెప్పారు. వైన్ షాపుల సమయపాలన నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. దీని తూచా తప్పకుండా పాటించవలసిన అవసరం మీకు ఎంతైనా ఉందని అన్నారు. సమయం పాలన అనేది చాలా ముఖ్యమని దీని మాత్రం మీరు కరెక్ట్ గా పాటించాలని తెలిపారు. లేనియెడల పరిస్థితులు ఇబ్బందికరంగా మారుతాయని అన్నారు. ఇదంతా మునుగోడు నియోజకవర్గం లోని ప్రజలంతా బాగుండాలని చేసే ప్రయత్నం తప్ప వేరే ఉద్దేశం కాదని ఆయన ముక్తకంఠంతో

# విశ్వక్‌సేన్ డైరెక్షన్‌లో కల్ట్

మాస్ కా దాస్ విశ్వక సేన్ మరోసారి మెగా ఫోన్ పట్టాడు. విశ్వక స్వీయ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'కల్ట్'. 'ఫలకనుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాల తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం కావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ఎంతో ఉత్కంఠభరితంగా, సాహసోపేత మైన కథాంశంతో ఉండబోతుందని తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా ద్వారా ఏకంగా 40 మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్నట్లు సమాచారం. వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి కాలపు యువతను ఆకట్టుకునేలా ఒక కొత్త తరహా కథను విశ్వక సేన్ స్వయంగా రాసి తెరకెక్కించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు మరియు ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. అయితే తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.





NINADAM CINEMA

## సుప్రీం ఆదేశాలు.. టైటిల్ మారుస్తామన్న చిత్ర బృందం

మనోజ్ బాజ్‌పేయీ తాజా సినిమా 'ఘూసఖోర్ పండత్' టైటిల్‌పై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ సినిమా పేరు మారిస్తేనే విడుదలకు అనుమతిస్తామని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. నేడు ఈ కేసుపై మరోసారి



విచారణ జరిగింది. టైటిల్‌ను మారుస్తామని చిత్రబృందం కోర్టుకు తెలపడంతో వివాదం కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. ''ఘూసఖోర్ పండత్' టైటిల్‌లో కచ్చితంగా మార్పులు చేస్తాం. కొత్త పేరును ఇంకా నిర్ణయించలేదు. కానీ, అది పాత పేరులా ఉండదు'' అని చిత్ర దర్శకులు కోర్టుకు వివరించారు. 'సినిమా ఎడిటింగ్ దశలోనే ఉంది. పేరు మారుస్తామని దర్శకులు తెలిపారు. ఇంక వివాదాలకు తావెక్కడుంది?' అని కోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది. టైటిల్ సమస్య పరిష్కారమైందని తెలిపింది.

## కేరళ స్టోరీ-2కు 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ




మనోజ్ బాజ్‌పేయి చిత్రం 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్‌పై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన తరుణంలో మరో వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు 'యూ/ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీనివల్ల 14 ఏళ్లు పైబడిన వారు ఈ సినిమాను వీక్షించే అవకాశం లభించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నిర్ణయంపై చిత్ర నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా స్పందిస్తూ, సెన్సార్ బోర్డు తమ కథలోని నిజాయితీని నమ్మిందని, బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. మత మార్పిడి వంటి సున్నితమైన అంశాలతో రూపొందిన ఈ చిత్రంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు. ఇది రాష్ట్రాన్ని కించపరిచేలా ఉన్న 'విద్వేషపూరిత ప్రోపగాండా' అని ఆయన అభివర్ణించారు. కేరళలోని లౌకిక సంప్రదాయాన్ని దెబ్బతీసేందుకు ఇలాంటి సినిమాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే నిర్మాత విపుల్ షా మాత్రం, ఈ సినిమా యువతులకు మరియు కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినదని అందుకే సెన్సార్ బోర్డు సానుకూలంగా స్పందించిందని అభిప్రాయపడ్డారు. కామఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో ఉల్కా గుప్త, అదితి భాటియా మరియు ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను విపుల్ షా నిర్మించాడు.



## హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో 'మిరాకిల్'

'సత్య గ్యాంగ్', 'రౌటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షఉటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్‌మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక ఆఫీసర్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజరు సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ 'మిరాకిల్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.

## అత్యాచార పాత్రలో నటించడం ఈజీ కాదు

తాప్సీ పన్నూ ప్రధాన పాత్రలో బాలీవుడ్ దర్శకుడు అనుభవ సిన్హా దర్శకత్వంలో తెరకెక్కిన 'అస్సి' చిత్రంలో అత్యాచార బాధితురాలిగా నటించిన మలయాళ నటి కని కుస్రుతి తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫిబ్రవరి 20న ఈ చిత్రం విడుదల కాబోతుండగా.. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. తాను ఈ చిత్రంలో 'పరిమ' అనే వివాహిత పాత్రలో నటించబోతున్నట్లు తెలిపింది. అత్యాచారానికి గురైన ఒక మహిళ అనుభవించే మానసిక వేదనను వేరొకరు పూర్తిగా అర్థం చేసుకోవడం అనేది చాలా కష్టమైన విషయం. అలాంటి పాత్రలో తాను నటించడం చాలా సవాలుతో కూడుకున్నది. ఒక నటిగా ఆ వేదనకు సాధ్యమైనంత దగ్గరగా వెళ్లడానికి ప్రయత్నించానని, కొన్ని క్షణాల్లో అది నిజంగా తనకే జరుగుతోందా అనేంతగా లీనమయ్యానని కని తెలిపారు. అయితే ఆ ట్రామాలోకి పూర్తిగా వెళ్లడం వల్ల వ్యక్తిగతంగా తనపై ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో కొంత దూరం పాటించానని ఆమె వివరించారు. భారతదేశంలో పెరుగుతున్న ఒక మహిళగా ఇలాంటి దాడులు లేదా వేదనల గురించి అవగాహన ఉండటం తనకు సహజమని తెలిపిన కని.. తన సన్నిహితులు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం వల్ల ఇది మన చుట్టూ ఉండే చేదు వాస్తవమని కని పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థలోని క్లిష్టతలను కూడా తాను అర్థం చేసుకున్నానని, కోర్టు విచారణల సమయంలో బాధితులు పాత గాయాలను మళ్లీ తలుచుకుంటూ ఎంత నరకం అనుభవిస్తారో తనకు అర్థమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో నివసించే పరిమ అనే మహిళ కిడ్నాప్‌కు గురై, సామూహిక అత్యాచారానికి గురైన తర్వాత ఆమె న్యాయం కోసం చేసే పోరాటం చుట్టూ ఈ చిత్ర కథ తిరుగుతుంది. ఈ చిత్రంలో తాప్సీ పన్నూ లాయర్‌గా నటించగా, మహమ్మద్ జీషన్ అయ్యూబ్, మనోజ్ పహ్వా, రేవతి తదితరులు కీలక పాత్రలు పోషించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787